R. No. M 3152. Estd. 1930.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT

A TELUGU NATIONAL KISAN WEEKLY. NELLORE. (S. I.)

సంపుటం 16 సంచిక 33 | శుక్రవారం - 10-8-45 - నెల్లూరు. | వెల 0-1-6.

# "జమీందారీ పద్ధతి పోవాలి"

—:o:—

వన్నెండు పుష్కరాల జమీందారీ పెత్తనాన్ని ఒక్కసారి పర్యవేక్షణచేస్తే, ఇంతటిక్కటల పాలయ్యేటట్టుమైన ప్రాజాపత్యం ఈ లోకంలో మరెక్కడనైనా వున్నదా అనిపిస్తుంది.

కాబట్టే, అంతులేనిబాధ లావరించియున్న జమీందారీరైతులు ఈ జమీందారీపద్ధతి పోవాలని మొరపెట్టుకుంటున్నారు.

కాంగ్రెసు మంత్రివర్గాలు పెత్తనానికివచ్చిన 1937 లో, "మాకొద్దీ జమీందారీపోందు" అని జమీనారైతులంతా భూనభోంతరాళములు బ్రద్దలౌనట్లు గర్జించినదాని ఫలితంగా "ప్రకాశం కమిటీ" యేర్పడింది. జమీందారీవిధానం రద్దుకావాలని ఆకమిటీ సూచించింది. కాని కమిటీ నివేదికానుసారం "జమీందారీ బిల్లు" బయటపడకముందే, కాంగ్రెస్ మంత్రివర్గాలు రాజీనామా లివ్వవలసివచ్చింది. దాంతో మళ్లీ జమీందారీ దౌష్ట్యానికి పట్టపగ్గాలులేకుండా పోయాయి.

ఈసారి ప్రజా మంత్రివర్గాలు వచ్చి రావటంతోనే అరమరలేని జమీందారీ విధానమునే పూర్తిగా రద్దుచేయవలెను. గత 143 సంవత్సరాల జమీందారీ దుండగాల కొండకన్న యింకనిదర్శనములకై వేచియుండనేలా?

# లోకమాన్యునితో నవయుగారంభం

ఇద్దరు గొప్ప దేశభక్తుల జయంతి వర్ధంతులీ వారములో జరిగినవి. కాంగ్రెసు స్థాపనాచార్యులలో ఒకరనదగిన సర్. ఫిరోజ్‌షామెహతా జననం 1845 ఆగష్టు 4 న. కాంగ్రెస్ నవయుగారంభానికి నాంది ప్రస్తావన గావించిన మహామహుడు బాల గంగాధరతిలక్ మరణం 1920 ఆగష్టు 1 న.

1941 ఆగష్టు 7 న రవీంద్రకవిచంద్రుడు కీర్తిశేషుడాయెను. కనక ఆగష్టు సంఘటనలు మనకు మహత్తరంగా సాంప్రదాయక ప్రాముఖ్యంగలవే.

1907 సూరత్ కాంగ్రెస్‌లో ఫిరోజ్‌షామెహతాపై కాలిజోడొకటి పడింది. ఎవరు దానిని విసిరిందీ తిలక్ అనుచరులెవరో దానిని మరెవరి మీదకో విసరగా అది ఇటువడిందని అన్నారు. కాంగ్రెస్‌లో అతివాద, మితవాద కక్షలకు బహిరంగంగా చీలిక ఏర్పడడానికి అదే ప్రథమం. ఆ తర్వాత మితవాదులు లిబరల్ పక్షంకాగా, కాంగ్రెసే అతివాది అయినది. మన దురదృష్టవశాత్తు లోకమాన్యుడు 1920 లోనే కాలంచేయుడంచేత ఆయన పేరిట ఆయన అనుచరులు కొందరు నేడు తమ అసమర్థతకు తిలకును ఉత్తర వాదిగా పేర్కొని రాజకీయ వ్యాపారం చేయడం తటస్థిస్తున్నది.

నిజానికి తిలక్ మహాప్రవక్త. ఆయన అన్న మాట అక్షరాలా జరిగితీరింది. మన జాతీయ వీరుడు శివాజీ అని చెప్పి, ఈ పర్యాయం ఒక ముస్లిం సోదరుడే మన జాతీయ వీరుడు కావచ్చునన్నారు తిలక్. (చూ. లోకాభి. తే 11-8-44 ది పేజి 1, కాలం 2, పేరా 5.) అంతే జరిగింది. ఆజాద్ నేడు మన జాతీయవీరుడేకాదు, జాతీయనాయకుడు.

ఫిరోజ్‌షా మెహతా కూడా సంకుచితవాదంపై దెబ్బతీసినవాడే. పార్శీలకు ప్రత్యేకత్వం కోరించే వారి దుస్సలహాలను ఖండించినాడు. ఆయన మాటలివి.

"తమ జన్మభూమిని అలింగనంచేసిన హిందూ ముస్లిములవలెనే, పార్శీలుకూడా మొదట భారతీయులై పిదప పార్శీలైతే వారు ఉత్తమమైన పార్శీలంపి నా మతం."

## స్వార్థరహిత దేశభక్తుడు

లోకమాన్యుని సూక్తిప్రకారం మన జాతీయవాదులకు అసహాయశూరుడైన జిన్నాసాహెబ్ కావలసింది(కథఅడ్డంతిరిగిందనుకోండి, అదివేరేవిషయం) లోకమాన్యునిగూర్చి జిన్నా వెల్వడించిన అభిప్రాయాన్ని విన్నారా? 'తిలక్ స్వార్థంలేని దేశభక్తుడు. భారత ప్రజానీకం, యువజనమండలి ఆయనను అమితంగా ఆదరించింది, ప్రేమించింది. ఆయన గొప్ప మేధాశక్తి నెరిగినవాడను. అనేకసంవత్సరాలు ఆయనతో కలిసి పనిచేసితిని. ముఖ్యంగా ఆయన జాతీయ దృక్పథం ప్రశంసనీయం' —మహమ్మదాలిజిన్నా.

తిలక్ ఒకడే దేశభక్తుడు. రాజకీయవేత్తకూడా అయి రాణించినాడు. —మౌలానా హజరత్ మోహిని.

వేవెల్ ప్రభువును ఎందుకా రమ్మన్నారా? ఎందుకు? క్రిప్సు చెప్పవేళారుగా 'ఒకేసారి శాశ్వతమైన రాజ్యాంగం ఇచ్చేఏర్పాటుచేస్తాం' అని. అందుకైనా ఇదిగో నాసూచన అని రాజాజీప్రకటన. తక్షణం రాష్ట్రాల ఎన్నికలు జరిపించి, రాష్ట్రీ శాసనసభల ప్రతినిధులను తదుపరి ఒకసభలోచేర్చి, వారిచే రాజ్యాంగం ఏర్పాటుచేయవచ్చునంటారు రాజాజీ. విడిగా వుండదలచిన రాష్ట్రాలు విడిపోవచ్చునన్నారు. ఇతర రాష్ట్రీ ములే కలియవచ్చునట. ఈసూచనకు క్రిప్సుగార ఎంతయూ కృతజ్ఞతని తెలియవచ్చింది.

అవన్నీ పుడకదయ్యా క్రిప్సుగారా? పాకిస్తానిచ్చి మళ్లీ మాట్లాడు మువ్మాటికి—మరొకమాట వేనొప్పుకోనంటారు లీగ్‌నియంత జిన్నా.

ఇంతకూ అదొర ఏమిస్తారో? అది తెలియకముందే ఎందుకీ మాటలన్నీ?

"లేబర్‌పార్టీ మీద ఆశలు పెట్టుకుంటున్నారు. కార్మికులకు ఇబ్బందులు కొన్ని వున్నవి. కాని వాండ్లు మనల్ని ఎక్కువగా అపరించేది పుత్తమాట. కాగా, వారివల్ల మనకు అనాదరణే ఎక్కువకావచ్చు. తమ నరకు లెక్కడికి రవాణాచేసి జీవిస్తున్నారు వాండ్లు. ఇదీ వాస్తవమైన సంగతి.

సలర్థై ఏండ్లనాటి మాట నేటికి నిజం కాదే వాళిలా ఏమైనా వున్నదా? ఇప్పటికిలేదు; లేవటి సంగతిలేదు.

## దోనేపూడి

కొల్లూరు ఫిర్కాలో మద్దినూనె పంపకం నెల రోజులుగా జరగటంలేదు. రివిన్యూఇన్స్పెక్టరుగారూ! ప్రజలు యిబ్బంది గమనిస్తారా? కంటే తేనుమేయటం తగదు.

—రైతు.

## ఆచార్య కృపాలనీ

జమీందారు రైతుకు ద్రోహంచేసినపుడు ఆయన ప్రాజాపత్యమును తొలగించవచ్చు. అంటే ఆజమీందారీని ఆయన నుండి తొలగించటమే. జమీందారులతో వ్యవహారం చేయటానికి గాంధిజీకి యీనాడు అధికారంలేదు. అందుచేత వారి బుద్ధిక సేవమీద ఆధారపడి ఉంటున్నాడు. కాని అధికారంవస్తే, జమీందారుడు రైతులయెడ తనవిధులను ఏనాడు సక్రమంగా నెరవేర్చడో, ఆనాడే ఆయన్ను తొలగించివేస్తారు.

## సమాన ప్రతిపత్తి

ఎప్పుడు ఎట్లా చేకూరుతుందో?

"ఇండియా, బర్మా, బ్రిటన్‌లకు సమాన ప్రతిపత్తి సమకూర్చటం నా ఆశయం. అయితే, అందుకవలంబించే మార్గాలు యేమిటో ఇప్పుడు ఖచ్చితంగా చెప్పలేను." ఇండియామంత్రి పెథిక్ లారెన్సు లండన్‌లోని ఇండియన్ జర్నలిస్టులతో అన్నమాటలివి.

## అన్నారెడ్డిపాళెం

15 తేది రామయోగీంద్రుని 61 వ జయంత్యుత్సవానికి భక్తులెల్లరు విచ్చేయప్రార్థన అని శ్రీ రామాశ్రమభక్తుల విజ్ఞప్తి.

ఊరేగింపు అనంతరం నోముల అప్పారాయ పండితుని భగవద్గీతా పఠనము, సా. 4 కు అప్పారాయకవిగారి ఉపన్యాసము, భజన రా. 9 కి తులసీదాసు రామాయణం కాలక్షేపం.

(2-వ కాలం కొరవ)

ఇరాక్, ఈరాన్, బర్మా, సయాం, ఇండియాలు కలిసి దక్షిణఆసియా రాజ్యమండలిగా తయారు గావలెనని నెహ్రూ ఉపన్యసించారు.

ఇంగ్లండులో లేబర్‌పార్టీ రాజ్యంలోనైనా వనికిరాని ప్రభువులసభ పోతుందా పోదా? అనవసరమైన సంస్థలు, కొండవీటిదాంతాడు వావపుని కానా వున్నవి ఇంగ్లీసురాజ్యంలో, వాటినన్నటినీ రద్దుచేయుటదాకా ఇంగ్లీసుప్రజలపై కొంతభారం తగ్గదు మంచి పెంపనే.

జగత్కథ:

# ఫ్రాంకో రాజ్యానికి అవసానకాలం

బెర్లిన్‌లోకూడిన అగ్రరాజ్యసభలో సర్వంగా ఖండితంగా తీర్మానమైనది ఫ్రాంకోసంగతి. మిత్రమండలిలో వానికి ప్రవేశంలేదన్నారు. వెంటనే ఫ్రాంకోరాజ్యాన్ని కూలద్రోయమని స్పెయిన్ ప్రజలను రష్యా రేడియోద్వారా హెచ్చరించడమైనది. నాటిలతో రష్యన్లకుపోరు ఆరంభం స్పెయిన్‌లోనేగదా? పేరుకు పోరాటం స్పెయిన్ ప్రజాపక్షాలకు జర్మన్లు, ఇటాలియన్ 'దాదాసాహెబ్' అయిన జనరల్ ఫ్రాంకో పక్షానికీగాని, నిజంగా జర్మనాటాంకులు, విమానాలకు మధ్య భీషణంగా సంఘర్షణలు జరిగినవి. అప్పుడా స్థానంలో అమనుల్లాను దీ కొన్నవారే దాదాసాహిబా. స్పెయిన్ ప్రజాపక్షాలకు ఆనాడు ఇంగ్లండు అమెరికాలు బాగాసహాయపడివుంటే, నాజీతత్వానికి అక్కడే అప్పుడే వల్లకాడు ఏర్పడేది.

జపాన్‌మీద అమెరికన్లు ఒక కొత్త భయంకరమైన బాంబు ప్రయోగించారు. అది ఒక్కదెబ్బన 4 చదరపుమైళ్ల పట్నవాసాన్ని నేలమట్టంచేసింది. తల్చుకుంటే, ఈలెక్కన నాల్గు రోజులలో జపాన్‌లో నలుసులేకుండా అమెరికన్లు చేయగల్గుదురు. అయితే ఇంత భయంకరమైన వసికి అమెరికాలో కూడా విషయజ్ఞులు వెనుదీస్తున్నారు. ఉత్తరోత్తర లోకాభ్యుదయానికి దీని నిరంతరప్రయోగం మంచిది కాదేమోనని అంటున్నారు. ఇంతలో జపాన్ ఎటు తిరిగి రాజీపడకపోతుందా అనికూడా కొందరికి అభిప్రాయంకద్దు.

జర్మనీని వ్యావసాయకదేశంగా చేయదలచే బెర్లినుసభ తీర్మానం నెహ్రూపండితునికి నచ్చలేదు. అది సాధ్యమూకాదు, మంచిదీ కాదని ఆయన అభిప్రాయం. జర్మన్లకు కడుపుభగ్గున మండేపనులు చేసినందువల్ల, మిత్రమండలి విధానమైన ప్రజాస్వామ్యవంధానుండి వారు వైదొలగి రహస్యంగా తిరిగి కుట్రచేసేయోచనకు దిగడమే జరుగుతుందని ఆయన భయం. గత యుద్ధానంతరం జరిగిన వర్సేల్సుసంధి గుణపాఠం వున్నదిగదా?

వర్సేల్సుసంధితర్వాత జరిగినదానికీ దీనికీ భేద మొకటివున్నది. జాతిసమితిని స్థాపించజేసి అందులో అమెరికా పాల్గొనలేదు. సంధిని సైతం అమెరికా అంగీకరించడానికి కాంగ్రెసు జరిగింది.

ఈసారి మొదటినుంచీ అమెరికాయే అన్నిటా పాల్గొనడం విశేషం. యూరప్‌లో అమెరికా మునిగివున్నది. అమెరికాలేకుంటే ఇంగ్లండుకీనాడు ఉనికే శూన్యం. అందుచేత నెహ్రూ దృష్టిలో అమెరికా రష్యాలే యూరప్‌లో పాశ్చాత్యప్రపంచంలో ఎన్నదగిన పెద్దరాజ్యాలు. బాల్కనురాజ్యాలు, ఆసియాలో ఇరాక్, ఇరాన్‌దేశాలవలె చిన్నరాజ్యాలన్నీ పెద్ద రాజ్యాలతో దేనినో అంటిపెట్టుకొని వుండవలసిందే.

ఇక ఆసియాలో నెహ్రూ అభిప్రాయంలో చైనా మొదట, తర్వాత ఇండియా పెద్దరాజ్యాలు. భావి ప్రపంచగతి ఈ నాల్గింటిచే నిర్ణయంకాగలదని ఆయన స్పష్టీకరించారు. (చూ. సంపాదకీయం) ఒకపెద్ద వ్యాపారి మన దేశాన్ని గొప్ప వ్యాపారవుదేశాలలో మూడవదన్నారు. పెద్దరాజ్యాలలోనే మనదేశంనాల్గవదంటున్నారు నెహ్రూ. సరిపోయింది. ఐతే మరి బ్రిటిష్ సామ్రాజ్యం సంగతో? ఆఫ్ఘనిస్థాన్.

(కొరవ మొదటికాలంలో)


# మంచి ఇండ్ల జాగాలు.

స్టోన్‌హవుస్‌పేట మెయిన్‌రోడ్డుకు, చెట్టిగుంటరోడ్డుకు మధ్య

రేబాలవారి తోటలో

(ఉదయగిరివారి తోట)

యింకా 80 నివేశనాలున్నవి.

26-8-45 తేదిన అక్కడే యేలం.

మంచి నీళ్లు,

మంచి గాలి.

ఇంకా వివరాలు వర్తస్తులకు:

రేబాల పట్టాభిరామరెడ్డి

స్టోన్‌హవుస్‌పేట, నెల్లూరు.

రేబాల పట్టాభిరామరెడ్డి

రేబాల లక్ష్మీనరసారెడ్డి

రేబాల సుబ్బరామరెడ్డి

రేబాల దశరథరామరెడ్డి

## ఇండ్ల జాగాల

# యాలం

శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి దేవస్థానము, గూడూరు, నెల్లూరుజిల్లా.

మద్రాసు హిందూమత ధర్మాదాయముల బోర్డు వారి వుత్తర్వు నెం 886, 4-3-1944తేది అనుసరించి బోర్డు మెమోరాండము నెం 49915/44-5 ADM 9-6-45 తేది ప్రకారము దేవస్థానము తాలూకు పూలతోట అను మెట్ట S. No. 617 యు 1-44 సెంట్లు విస్తీర్ణంగల ప్రదేశము ఇండ్లజాగాలకుగాను 25-8-1945 తేది పై దేవస్థానము మేనేజింగు ట్రస్టీగారి అధ్యక్ష్యమున బహిరంగ యేలం వేయబడును.

1. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి దేవస్థానమువద్ద వుదయము 10 గంటలకు యాలం వేయబడును.

2. సదరు భూమిని ప్లాటులుచేసి ప్లాటు వరుసగా యాలంవేయబడును. సదరుభూమిని ప్లాట్లు చేయబడినప్లాను దేవస్థానము ఆఫీసులోవుండును. ఎవ్వరైనను మధ్యాహ్నము రెండు గంటలమీద చూచుకొనవచ్చును.

3. పాట పెట్టదలచుకొన్నవారు యాలం తేదికి ముందుగా దేవస్థానము ఆఫీసులో రూ 50 లు ముందుగా ధరావత్తుకట్టి రశీదుపొంది స్వయముగా పాట పెట్టవలెను. అట్లు చేయనిచో యాలంపాట పెట్టుటకు హక్కులేదు.

4. హెచ్చుపాటమీద యాలం తెంపబడును.

5. యాలంలో హెచ్చు పాటదారునిమీద యాలం తెంచుటలో మేనేజింగుట్రస్టీ అభిప్రాయములో సరి అయిన పాటరాలేదని తోచినయెడల పాట రద్దుపరచుటకున్నూ యాలం వేయుటకు నిరాకరించుటకున్ను మేనేజింగు ట్రస్టీగారికి పూర్తి అధికారముగలదు.

6. పాట తెగినవెంటనే సదరు పాటమొత్తంలో నాల్గవవంతు అడ్వాన్సుగా అప్పుడే కట్టవలయును సదరు యాలంపాట మద్రాసు హిందూమత ధర్మాదాయములబోర్డువారు ఖాయపరచిన వెంటనే హెచ్చు పాటదార్లకు తెలిపిన ఒకనెల దినములోపలం కొర్వ మొత్తంకట్టి రశీదుపొంది వారి ఖర్చులతోటి వారే స్టాంపుల వగైరాలుకొని విక్రయపత్రము వ్రాయించుకొని రిజిష్టరు చేయించుకొనవలెసినది. అట్లు చేయక భిన్నముగా ప్రవర్తించినయెడల దేవస్థానము వారివద్దనున్న పాటదారుని ధనము వరుపీటుచేసుకొనుచూ దేవస్థానమువారు తిరుగ యాలంవేసి అందలి కలుగునష్టమును పాటదారునివల్ల రాబట్టుకొనుటకు దేవస్థానమునకు అధికారమువున్నది.

7 ఏ కారణముచేతనైనా సదరు యాలం ఖాయపరచనియెడల హెచ్చు పాటదారుడు కట్టి రశీదు పొందివున్న మొత్తము వడ్డీలేకుండా వాపసు ఇవ్వబడును.

8. తక్కువ పాటదార్ల ధరావత్తు మొత్తము యాలం పూర్తిఅయిన తరువాత అదినం సాయంత్రమే వాపసు యివ్వబడును.

గూడూరు } కె. రామకృష్ణనాయుడు,
30-7-45 } మేనేజింగ్ ట్రస్టీ.


## వినాయక

11—8—45 రెండవవారం

బాంబే టాకీసువారి

### ★ బసంత్ ★

ముంతాజ్ శాంతి — ఉల్లాస్.

తరువాత పిలిం:—

పాదుకా (తెలుగు)

సి. యస్. ఆర్. — బందా — అద్దంకి

కన్నాంబ — పుష్పవల్లి.

త్వరలో: **Taqdeer**

మోతిలాల్ — నర్గీస

చంద్రమోహన్ — వాస్తి.


కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. 139/1945.

వాది: P. L. నరశింహ్వం

ప్రతివాది: మాచవరం సుబ్బయ్య

యీనెంబరున వాది మీమీద దావాచేసినందున్ను మీకు దావానోటీసుకుగాను తె 28—8—45 దికి వాయిదా వేశినారు. ఆరోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై మీకు ఆక్షేపణలున్న తెలుపుకోవలెను.

కావలి, పుదాలి రామయ్య బి. ఏ. బి. ఎల్.
5-8-45. వాది వకీలు.


సాకరియా ఆమ్లా హేరాయిల్

నల్లని కురులకు




ఇంపైన వాసనకు

సాకరియా పెర్ఫ్యూమరీ డిపో ..... నెల్లూరు.



## హోల్ సేల్ జవుళి వ్యాపారం

## ట్రంకురోడ్డు, నెల్లూరు.

★

కోమలవిలాస్ ప్రక్కన మిద్దెమీద

## టి. రాధాకృష్ణయ్య


# నెల్లూరు ముచ్చట్లు

### పేకాట - అరెస్టు

7 తేది సాయంత్రం నెల్లూరు అర్తితోట కేశవులు హోటల్లో పేకాడుచున్నారని క్రింది వర్తమానముపై మందిని అరెస్టుచేసి జామీనుమీద విడుదలచేశారు. వెంటి కోర్టులో వీరిమీద కేసుపెట్టబడింది. 11 తేది వాయిదా.

ముద్దాయిల పేర్లు

1. ఆలంకెట్టి కేశవులు. హోటలు కీపరు. 2. రావిళ్ల లక్ష్మినరసింహ్వారు నాయుడు-కోరుటూరు. 3. పలగాని పీరారెడ్డి-దామరమడుగు. 4. సూరా సీతారామిరెడ్డి-నెల్లూరు. 5. పేమసాని రామానాయుడు-అచార్ల పార్లపల్లి. 6 యరబోలు ఆదిశేషయ్య-పైనంపురం మజరా కొత్తపాలెం. 7. పురిణి రాఘవరెడ్డి-నెల్లూరు. 8. అల్లూత్తి శ్రీపతినాయుడు-కొత్తపాలెం. 9. లక్కాకుల రోశయ్య-నెల్లూరు. 10. అమరా చినరామయ్య-అర్తితోట. 11 కాటూరు రాజగోపాలరెడ్డి-కందుకూరు. 12. పంచెళ్లపల్లి నాగిరెడ్డి-నెల్లూరు. 13. సారంగం సుబ్బయ్య-కోట. 14. పెమ్మసాని గిరవ్వనాయుడు- తుమ్మలతలపూరు. 54 పేకలున్ను. చాపమీద 97 రూపాయల చిల్లరయున్ను వున్నట్లు పోలీసులు కేసు. ముద్దాయిలు యిదంతా అబద్ధమని వకీలునుపెట్టి వాదించబోతున్నారట.

* * *

నెల్లూరులో పేకాటలు విపరీతంగా వున్నవి. రెడ్డి యువకులు చాలామంది గ్రామాలొదిలిపెట్టి పేకాటం కోసరం నెల్లూరొచ్చి అదేపనిగా ఆడుతున్నారు. ఒక్కొక్కనాడు మూడేసి, నాలుగేసివేలు ఒక్కొక్క వ్యక్తి ఓడుతున్నాడనిగూడా తెలుస్తుంది. కొన్ని హోటళ్లలో ఈపేకాటలాభాలే ప్రాధాన్యంగా గడిపబడుతున్నవట. పోలీసులు శ్రద్ధతీసుకొని జూదాలాడకుండాచేయడం అత్యవసరం.

### ఏటిమీద ప్రయాణం

30 తేది నుంచి ఏటికి అప్పుడప్పుడు పెల్లరావడం రాకపోకల కిబ్బందిగల్గడం తటస్థిస్తున్నది. పడవలు లైసెన్సు లేనందువల్ల నడవడంలేదు. 30 తేదిన ప్రమాదం జరగబోయిన పడవ నడపడాన్నిగూర్చి పోలీసువిచారణ జరుగుచున్నది. రైళ్లలో టిక్కెట్లివ్వక పోవడం, పడవలు లేకపోవడంవల్ల ప్రయాణీకులు మహాయిబ్బంది పడుతున్నారు. గత్యంతరంలేక ఏటి వెల్లవ సరిగ్గా తగ్గకముందే సాహసంతో ఏట్లో వడుస్తున్నారుగూడ. టిక్కెట్లివ్వనందునటిక్కెట్లులేకనే వేన కువేలు రైళ్ళ పుట్‌బోర్డులమీద నిలబడి ప్రయాణం సాగిస్తున్నారు. ఈపరిస్థితుల్లో కలెక్టరువారు తక్షణం చర్యతీసుకొని ప్రతిబండికి 1, 2 పెట్టెలు తగిలించి కోవూరు నెల్లూరుస్టేషన్లమధ్య నడపడంగాని లేక రైల్వేవంతెనమీదనైనా కొన్ని నియమిత వేళలందు ప్రజల నడవనివ్వడంగాని చేయకపోతే నెల్లూరుకు పల్లెయులు చేరడంగాని అత్యవసర కార్యాలుండేవారు, రాకపోకలు సాగించడంగాని చాలా దుస్తరమౌతుంది.

### కేసులు

కేసరి పత్రికాధిపతి పి. వి. సుబ్బారావుగారు హరిశ్చంద్ర నాటక ప్రదర్శనంలో పల్లికను మోసం చేశారని గజపతినాయుడు కోర్టులో సంవత్సరం శిక్ష విధింపబడ్డది. అప్పీల్లో ఆకేసును జిల్లాజడ్జీగారు విని 7 తేదిన 6 మాసాలకు శిక్ష తగ్గించారు. వి క్లాసుయివ్వబడింది.

ఆములూరు దావా కోటయ్యను 20-3-45 తేదిన హత్యచేసిన కేసును జిల్లా సెషన్సుజడ్జీగారు 6 7 తేదులు విచారించి 7 తేదిన ముద్దాయి పద్మాలింగయ్యకు మరణశిక్ష విధించారు. ఈవిధంగా వెంటవెంటనే సెషన్సు కేసులు పరిష్కారమగుచున్న యెడల భయోత్పాతంవల్ల రౌడీయిజం కొంత తగ్గగలదు.

### కట్టె—బొగ్గు

మళ్లీ యీమధ్య వీటికి కరువొచ్చింది. కలెక్టరువారు యిదివరకుమాదిరి శ్రద్ధపుచ్చుకోవడం లేదేమో. హోల్‌సేల్ డీలర్లు యితరచోట్లకు కట్టె బొగ్గు నష్టయిచేసే అవకాశం ఇచ్చినందున నెల్లూరు ప్రజలల్లాడిపోతున్నారు. కలెక్టరుగారు తక్షణం చర్య తీసికోకపోతే వచ్చే వర్షాకాలంలో పురజనులు మహాబాధ పడగలరు.

### లక్కీబోర్డు

బాల్‌జాక్సు, పిన్‌బోర్డు, రింగు వీటికి లైసెన్సు యిచ్చినట్లు తెలుస్తుంది. ఈ ఆటలు స్కిల్‌గేమ్సు గాబావించి ఒక్కడే ఆదే అవకాశంతో లైసెన్సిచ్చారనీ, పైన్ బిడ్డింగ్సు ఉండకూడదనీ లైసెన్సులో ఉన్నా వందలకొలది ఆడుతున్నారనీ యివి చాన్సు గేమ్సేగాని స్కిల్‌గేమ్సుకావనీ, ప్రజలదబ్బు దోపిడి జరుగుతున్నదనీ మాకు వర్తమానాలొస్తున్నవి. అధికారులు రాము ప్రత్యక్షంగా గాకుండా పరోక్షంలో, జరిగేదర్యాప్తు గమనించి తక్షణం దీన్ని నిలుపుదలచేస్తారని కోరుచున్నాము.

### ఆంధ్రకేసరి రాక

ఆంధ్ర వృద్ధ నాయకుడు ప్రకాశంపంతులు 25 తేది నెల్లూరు వస్తారనీ 3 రోజులు నెల్లూరుజిల్లా పర్యటనమనీ తెలుస్తున్నది. వీరిని భక్తిపురస్సరంగా సన్మానించుటేకాక ఆయా ప్రాంతాల గల యిబ్బందుల నన్నిటినీగూడ క్రోడీకరించి నివేదించడమవసరం.

జమీన్‌రైతుల గోడు మిన్నుముట్టిపోతున్నది. కాంగ్రెసు మంత్రివర్గం జమీందారులనే కోటెర్రాచులను తెవగొట్టివదలడంవల్ల జమీందారుల రైతుల ధనమాన ప్రాణంమీద వీరవిహారం చేస్తున్నారు. వీరి దుండగాల దర్శించాలంటే యే నాయకుడైనా ఒక్క వారంరోజులు వెంకటగిరితాలూకాలో సంచారం చేస్తే బోధపడుతుంది. ఈ మాటు కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడ్డ వెంటనే అన్నిటికంటే ముందు జమీందారీ సమస్యను తీర్చవలసియున్నది. ఈ దుక్కుతోకను ఎన్ని బద్దలు వేసి కట్టినా యేమీ లాభంలేదు. తోక తెగ్గొట్టడమే దీనికి పరిష్కారమార్గం వెంటనేజమీందారీపద్ధతి రద్దుగాంచే జాతీయప్రభుత్వం ఆర్థికంగాగూడా నిలబడలేదు. లక్షలాది ప్రజలను బేజవాబుదారీగల జమీందార్లనే కృూరమృగాల వాతబెట్టి ఏ ప్రభుత్వంగూడా చాలాకాలం నిలువలేదు. ప్రకాశంపంతులేగాదు ఆంధ్ర నాయకులంతా యీ రహస్యాన్ని గుర్తించకపోతే మంత్రివర్గంమాత్రం ఒక్కక్షణంగూడ నిలవదని ఖండితంగా తెలిసికోవడమవసరం.

#### ప్రకాశం నిధి

ఈనెటికి శివరామయ్యపంతులు రు 116, మూలె కొండయ్యగారు రు 116, శేఖరదరామిరెడ్డి రు 116, హోటల్‌సంఘం 116, గుమాస్తాల సంఘం 116, చూమాటి మల్లారెడ్డి 116, వి. రామస్వామయ్య 100 ఒకరెడ్డియువకుడు 100, చిల్లరగా 300, యిప్పటికి వసూలయినట్లు తెలుస్తుంది. ఇంకా విద్యార్థికాంగ్రెసు యితరసంఘాలుగూడ కృషిచేస్తున్నవి.

### గుడ్డల కరువు

రామః రామః గుడ్డలకరవు నానాటికి హెచ్చుపెరిగిపోతున్నది. నివారణమార్గమేమీ కనుపడలేదు. స్పెషియల్ కమీషనరేమో వర్మిటునిస్తాం అవసరంలేదు. గుడ్డ సమృద్ధిగుంది రాకపోక లాటంకమేనంటారు. ఏ కారణంచేతనైతేనేమి పల్లెలకు గుడ్డ బొత్తిగా అందడంలేదు. స్టాండర్డుగుడ్డన్నా వుంటే సామాన్య ప్రజానీకానికి కొంత ఆదుకునేది. స్టాండర్డు గుడ్డలమ్మే దుకాణాలున్నవిగాని అక్కడేమో గుడ్డ బొత్తిగాన్లేదు.

6 తేదిన నెల్లూరు బజారులో మధ్యాహ్నం 4 నుండి సాయంత్రం 7 దాక అన్ని దుకాణాల్లో ఒకేదఫా అమ్మమని యేర్పాటుచేసినందున ప్రజలు పొల్లలబడి ఒక్కొక్క దుకాణంమీద వందలు వేలు మూగడంవల్ల కొనుక్కోవలసినవారికి అది యేమాత్రం సాధ్యం కాకుండా పోయింది. ఏ అంగట్లో ఏదివున్నదో తెలియనందున ఏదో ఒకఅంగట్లో దూరడం ఏదోఒక పేలిక దొరికింది తేవడం యేర్పడ్డదేగాని (అదిగూడా రౌడీజానికిసిద్ధపడ్డవాళ్లకు) అవసరమైన

(కొనవ 7-వ పేజీలో)

## విమర్శాంతరంగాలు:

# తప్పులెన్నువారు తమతప్పులెరుగరు....

మర్రిమీద తంతే మూతిపండ్లు రాలాయట వెనకటికొకాయనకు. అట్లే ఎక్కడో బ్రిటన్‌లో లేబర్‌పార్టీ మంత్రివర్గం ఏర్పడటంతోనే లాహోర్ జట్కావాలాకు పొంగుకొచ్చింది "మా అట్లీ ప్రధానమంత్రయితే, నివ్వవదివిరా నామీదదాష్టీకం చెయ్యటానికి" అంటూ పోలీసు కానిస్టేబిల్‌ను కంపె తీసుకొని బేకాడుట!

అతనికీ చైతన్యం ఎక్కడనుంచి ఊడిపడిందంటారు? "ప్రపంచ కార్మికులంతా ఏకకుటుంబీకులే వారు సంకుచితజాతీయ హద్దుల నతిగమించువారు" అని మార్క్సు కాలంనుండి కమ్యూనిస్టులు కల్గించుతూవచ్చిన మిడిమిడి జ్ఞానమనే చైతన్యమే. ఆజట్కావాలాకేంతెలుసు! ఆప్రచారం నిజమే అని నమ్మాడుగాబోలు.

రష్యాలో కార్మిక సార్వభౌముడు స్టాలిన్ వుంటేయేం? ఇంగ్లండులో అట్లీ అమాత్యపదుడైతేయేం? ఇండియాలోని కార్మికునకు ఒరిగేదేముంటుంది? 'మావాడు' అనుకోవటంలో పొరపాటుమనదిగాని ఒకర్నని ప్రయోజనమేమి?

అసలు రహస్యం చెప్పమంటారా? పందొమ్మిదో శతాబ్దపు సామ్రాజ్యవాదాలుపోయి, 20 వ శతాబ్దంలో నూత్న సామ్రాజ్యవాదాలు బయలుదేరాయి. స్వదేశాలలో సోషలిజమును ఆచరించుతూనే పతితదేశాల దోపిడీని నిరంతరాయముగ కొనసాగించుతూనే వుంటాయవి. దీన్నే 'రక్తసామ్రాజ్యవాదం' (రెడ్ ఇంపీరియలిజం) అంటారు. నేటి సోషలిస్టు రష్యా పోలెండు, ఇతర బాల్కన్‌రాజ్యాలలో జరుపుతున్న వ్యవహారకాండ ఇటు 'సోషలిస్టు బ్రిటన్' ఇండియాలో సాగించుచున్న పరిపాలనా సంవిధానమూ యీచావకుకు చెందినవే. అది గ్రహించుకోక, వెర్రి ఆలోచనలతో, అటు రష్యాగాని, ఇటు బ్రిటన్‌గానీ యేమో ఒరగపెడుతుందనుకోవటం మనదే తప్పు! కాబట్టి ఇంతటనైనా 'పతికసామ్రాజ్య వాదలోకం పోయి' కార్మిక సామ్రాజ్య వాదయుగ మారంభమైందని తెలుసుకొని, పతితదేశాల కార్మికులు వెర్రి వీడి, మున్ముందు జాతీయమార్గమున, జాతీయ నాయకత్వము ననుసరించుట వినా గత్యంతరంలేదని తెలుసుకొనదగును.

### తప్పులెన్నువారు....

చేసినపాపం చెబితే తీరుతుందంటారు! అన్ని మతాలవారు దీన్ని గుర్తిస్తారు. కాని మన మతంలేని మతా 'పాపం' 'తప్పు' 'పొరపాటు' అనేపదాలు ఉన్నాయనిగూడ గుర్తించనపుడు ఈసామెత వారికెట్లా వర్తిస్తుంది? "తప్పులు సవరించుకోవటం ధీమంతుల లక్షణం" అని ఒకరికి నీతులుబోధించు ప్రజాశక్తి "తప్పులెన్నువారు తమతప్పులెరుగరు...." అనిపించుకుంది.

బెజవాడలో పట్టాభిగారి ఉపన్యాసం వినటానికి 'కామ్రేడ్ కంభంపాటి' వెళ్ళాడట. ఆయన ఉపన్యాసాన్ని సాంకల్యంగా విన్నాడటగూడ!

విజంగా ఇదేసంభవించియున్నట్లయితే 24 తేది ప్రజాశక్తిలో మద్దుకూరువారి వ్యాసంబదులు, "కంభంపాటి కారాలు, మిరియాలు" ప్రత్యక్షమయ్యేవి! అందుకు సందేహమా? ఎవటివారిని గేలిచెయ్యటానికి అవకాశం దొరకాలేగానీ ప్రజాశక్తి జారవిడుచుకుంటుందా అట్టిమహత్తరావకాశాన్ని? అట్లా జారవిడుచుకోవటం 'బోల్షివిక్ సాంప్రదాయం' కాదుగా! పోని కంభంపాటి సభకువెళ్లాడే అనుకుందాం. సభా వృత్తాంతంను 'తన అధికారి' మద్దుకూరికి నివేదించుకోకుండా, ఒక్కక్షణమైనా వుండేవాడంటారా? కంభంపాటి ఆసభకు వెళ్లివుంటే, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభల్లోని రిపోర్టులపై ఆధారపడి మద్దుకూరికి వ్యాసం వ్రాయాల్సిన అవసరం వుండదనటం సర్వజనాంగీకారమే. దీన్నిబట్టి తెల్సుకోవచ్చు కంభంపాటి పట్టాభిగారిసభ చాయలకేవెళ్లలేదని!

ఈవాదమును బలపరచటానికి మరొక ప్రబల నిదర్శనంగూడవుంది. పట్టాభిగారి ఉపన్యాస వాహినికి అధ్యక్షులు గోపాలరెడ్డి అడ్డువచ్చారని, అంతోవన్యాసంలో పట్టాభిగారి ఉపన్యాసంపై ఒకరిమార్కు చేశారని అది కంభంపాటి తన చెవులబడ్డదనీ అంటారు. కాని గోపాలరెడ్డిగారు అట్టిదేమీ తనకు తెలియదని, అట్టిమాటలు తానసలేదనీ చెప్తున్నారు. (జ. ఆ. రై. 3-8-45 పేజి 7 'శీర్షిక అద్దం') దీన్నిబట్టి తెలుస్తుంది కంభంపాటివారు ఒక కల్పనాకథ నల్లారని!

ఈ అల్లికంతా ఎందుకంటే ఒకటే కారణం. పట్టాభిగారి సవరణ స్టేటుమెంటుతో నడ్డివిరిగిన 'దంద్రం' కూతలకు ఊతమీయటానికి, తద్వారా తమపార్టీసభ్యులు, సింపతైజర్లు జారిపోకుండా కాపాడుకోటానికిన్నీ-అంతే, "ప్రజాశక్తి అసత్యాలువ్రాయదవి. అందలి మాటలన్నీ వేదాక్షరాలని" వెర్రి ప్రచారం మొదటినుంచి జరిగిందేగా? ఇంకా జరుగుతున్నదేగా? అందరినీ వెర్రివారినిచేసి, అసత్యాన్ని అవాచ్యాలను నమ్మించటానికి కంభంపాటి వ్రాతలకు మూలకారణం. హిట్లర్ అన్నాడుగా "ఎంత పెద్ద అబద్ధంచెప్తే, అంత ఎక్కువగా జనం నమ్ముతారని" ఆ టెక్నిక్కే యిక్కడ ప్రయోగిస్తున్నారు. అన్యంగాదు.

ఇక ఆ 'సర్క్యులర్' విషయమై గతవారం మేమువ్రాసిన అభిప్రాయాన్నే గాంధీజీ యీవారం బలపరచారని తెల్పుటకెంతయు సంతసించుచున్నాం.

### లండన్ యాత్ర

అట్లీ అమాత్యశేఖరుడయ్యేసరికి, ప్రతివారూ లండన్ యాత్ర చేదామని కట్ట, బట్ట కట్టుతున్నారు!

ఆంధ్రరాష్ట్రం విషయమై బ్రిటిష్ ప్రభుత్వానికి నచ్చచెప్పేందుకు సర్ విజయా లండన్ వెళ్తారని, బరంపురం విశాలాంధ్రవాణి జోస్యంచెప్తున్నది. ఐతే గియితే ఆంధ్రమహాసభకుఅధ్యక్షులుకావాలనే రామచంద్రారెడ్డిగారు ఊరికేవుంటారా అని మా సందేహం!

పెరియార్‌గారు ద్రవిడకళకంస్థాపనకు, జిన్నా పాకిస్థాన స్థాపనకు, అంబేద్కర్ హరిజనస్థాన స్థాపనకు కమ్యూనిస్టులు కల్పనాస్థాన స్థాపనకు, డిప్యుటేషన్లు నడువచ్చు. లేదా మహాజర్లలో మహత్తరవిప్లవశక్తివుందని కోరించి, సాధించిన ప్రబుద్ధులు మహజర్లే పంపుకోవచ్చు.

ఎవరువెళ్లినా, వెళ్లకపోయినా నెహ్రూ, అజాద్‌లు లండన్‌వెళ్లటం తథ్యంగావచ్చునంటారు నాగపూర్ టైమ్సు ఢిల్లీ విలేఖరి! వీరువెళ్లాలని కుతూహలపడుతున్నారో లేదోగాని బ్రిటిష్ లేబర్‌పార్టీ అధ్యక్షుడు లాస్కీమాత్రం 'నెహ్రూ లండనువస్తే బాగుంటుంది' అనే అభిప్రాయం వెలిబుచ్చారు!

పిలుపువస్తే పెండ్లికి వెళ్లాలిగాని, పిలవనిపేరంటానికి వెళ్లాలనుకొనే యీ పోటుపేరంట్రాండెందుకయ్యా! స్వరాజ్యంవస్తే ఆంధ్రరాష్ట్రంరాక యెక్కడకుపోతుంది! కాబట్టి యీ సమయంలో అందరూ గూడ స్వరాజ్యం సాధించే విషయమాలోచించటమే మంచిదిగదా?

### మన సీతాకోకచిలుకలు

చర్చిల్ (టోరీ) పెత్తనం సాగినంతకాలం "జై చర్చిల్‌మహామంత్రికి జై" అని బండా బజాన వేసుకొని, టోరీయిజమును బ్రహ్మరథం పట్టినవారే, తీరా అక్కడ చర్చిల్‌పతనమై లేబర్‌పార్టీ అట్లీ ప్రధానమంత్రి అయ్యేసరికి "ఓ! ఫేష్ బ్రిటిష్ సోషలిజముకిదే స్వాగతం-విజయీభవ" అని భట్రాజు పొగడ్త ప్రారంభించారు! ఏయెండ కాగొడుగుపట్టేవారు యింకెవరుంటారు? మన జస్టిస్ సీతాకోకచిలుకగాక.

ఇప్పుడిప్పుడే మరొక పిల్లకూనముఠాకూడ యీ బృందంలో యీవిషయంలో పోటీకిదిగింది. బ్రిటిష్ ఎన్నికలలో లేబర్‌పార్టీని ఎదిరించి బ్రిటిష్ కమ్యూనిస్టులు పోరాడినకాలంలో, (నిన్నమొన్నటివరకు) లేబర్‌పార్టీ పరాజయానికి ఇండియాలో పలుగురు, పారంతో గోతుల త్రవ్విన కమ్యూనిస్టు భయ్యాలు,

అటు "బ్రిటన్‌లో లేబర్‌పార్టీని క. పా. బలపరుస్తుంది" అనేసరికి మీ అభిప్రాయమే మా అభిప్రాయం" అన్నారు మనవారు.

భారతదేశాన్ని దోచుకోవటంలో బ్రిటన్‌లోని పార్టీలు మధ్యభిగ్రాంభేదమేగాని ఆ దోపిడి తగదనేవారులేరు! అలాంటివారంతా అక్కడ యేకమైతే, తోకవెంబడినారాయణ అంటూ మనవారు వారితోపాటు కదను త్రొక్కుతుంటె. (జస్టిస్‌పార్టీది ఒకరకం రంగుమార్పయితే, కమ్యూనిస్టులది మరో తీరు రంగుమార్పే.

ఎట్లాఅయిన—అనుసరణ! అంధానుసరణ! దొందూ దొందే—

### ఒరియా ఆంధ్రులు

ఎట్టకేలకు ఒరిస్సా కాంగ్రెసువాదులకు జ్ఞానోదయంకల్గినట్లు తెలియవచ్చుట సంతోషదాయకం- ఆంధ్రపైరి గోదావరి మిశ్రప్రేరిత దుష్ప్రచారవాహినీ పూరిమండి ఒరిస్సా కాంగ్రెసును ఒప్పుకొస్తున్న హరేకృష్ణమెహతాబ్, విశ్వనాథదాస్‌గార్లు ఈసమయంలో అభినందించకుండ ఉండజాలం. రుషికుల్యా (మాచ్‌ఖండ్ ప్రాజెక్టు) విషయమై ఆలోచించవలసినది విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సంగతిగాని దాని స్వామ్యం ఎవరిది అని గాదంటూబుద్ధిచెప్పారు.

ఇక ఒరిస్సా రాష్ట్రంలో అల్పసంఖ్యాకులుగ వున్న ఆంధ్రులు, వంగీయులు ఇంకా యితరరాష్ట్రీయులకు ఒరియావారు కల్గిస్తున్న వినూత్న చిక్కులనేకమున్నాయి. ఉద్యోగాల విషయంలో అల్పసంఖ్యాకులు ముఖ్యంగా ఆంధ్రులకు అనేకయిక్కట్లు కల్గిస్తున్నారు. ఆంధ్రుడొకడు గంజాం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమింపబడేసరికి, కొంపమునిగిపోయినట్లు గోల ప్రారంభించారు ఓఢ్రులు!

ఇదిట్లావుంటే డొమిసైల్ కమిటీ అంటూ ఒకదాన్ని వేసి, ఒకనివేదిక తయారుచేయించారు. దాని ప్రకారం ఒరియాలో కలిసిన ఆంధ్ర జిల్లాలవారు గూడ పరాయివారుగా పరిగణింపబడతారన్నమాటే!

(కొరవ 6-వ పేజిలో)


జమీన్‌రైతు చందా:

| | |
|---|---|
| సంవత్సరానికి | 5—0—0 |
| అర్ధ సంవత్సరానికి | 2—12—0 |
| విడి ప్రతి | 0—1—6 |

కుష్ఠు

బొల్లి, సెగ, సవాయి, మొదలైన సకల మేహములకు

గ్యారంటీ చికిత్స

10 దినములో వ్యాధులాగును, యోగ్యతాపత్రములు ఉచితము

రెడ్డి అండుకో (రిజిస్టర్డు)

గోపాలపురము .... తణుకు

ఈశ్వర్సు

రత్నపురుష లేహ్యాం

బలము, యౌవనముకు

(అన్నిషాపులలోను)

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులచేస్తుంది. దిగులు పడవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నాణ్యమునకు —

నవ నాగరికతకు —

నమ్మకానికి - వస్త్రాలయం

: భారతీ మార్టు :

ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు

మదరాస్ : : నెల్లూరు

కామినియా నూనె (రిజిస్టర్డు)

శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అంతమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

మనోహర సౌరభమందు అసమాన ప్రఖ్యాతిచిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కనెల్లెడల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన అత్యుత్తమమైన సబ్బులు.

Sole Agents: Anglo-Indian Drug & Chemical Co.. BOMBAY 2

కావలి డి. ము. కోర్టులో

O.P. No. 25/45.

పిటిషనరు: కొండవి వెంకటక్రిష్ణమూర్తి.
రెస్పాండెంటు: కొండవి భుజంగరావు

లేటు కొండవి వెంకటసుబ్బమ్మ పొందిన రిక్రీ బాకీని వసూలుపర్చుకొనేనిమిత్తం యీనెంబరు పిటిషనరు వారసు పర్తిపికేటుకుగాను పిటిషను దాఖలుచేసుకొని యున్నారు. సదరు పిటిషనుమీద నోటీసుకు గాను 8—9—45 తేదికి వాయిదా వేయబడియున్నది. వాయిదానాడు కోర్టులో పగలు 10 గంటలకు హాజరై ఆక్షేపణలున్న తెల్పుకోవలసినది.

యం. దశరధరామిరెడ్డి. ప్లీడరు.



దార్ఢ్యము, శక్తి, ఉత్సాహములకు

**ఆంతకనిగ్రహ మాత్రలు**

సా టి లే ని టా ని క్

32 మాత్రల సీసా రు. 1-4-0

ఆంతకనిగ్రహ ఫార్మసీ, 26. బ్రాడ్వే—మద్రాసు.
ఏజంట్లు: రవి ఫార్మసీ, ట్రంకురోడ్డు, నెల్లూరు.



10—8—45 ఆదివారం

బుచ్చిరెడ్డిపాలెం హాలులో

★ సక్కుబాయి ★

సూరవరపు వెంకటేశ్వర్లు • సుందరమ్మ (మాలపిల్ల ఫేమ్) ఎస్. కేశవరావు మొదలగువారు.



**కుష్ఠు, బొల్లి**

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటిచికిత్స. క్యాటలాగు ఉచితము. బి వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.



**మీ నూతన కట్టడములకు**

*

నాణ్యమునకు ఘట్టితనమునకు ప్రసిద్ధిచెందిన మైసూరు టేకుకొయ్యను వాడండి.
ఇంకను అనేకరకాల మైసూరు, నైజాము కొయ్య మాతావున దొరుకును.

**అక్కన వెంకయ్య అండ్ సన్సు**

తిప్పరాజువారి సత్రంప్రక్కన
ట్రంకురోడ్డు, నెల్లూరు.



గొప్ప సినిమా నటీ నటులతో

17—8—45 శుక్రవారము

నెల్లూరు టౌనుహాలులో
వర్షమువచ్చినను నాటకం జరుపబడును.

**❊ సతీ సక్కుబాయి ❊**

సుందరమ్మ (మాలపిల్ల టాకీఫేమ్, సూరవరపు. వై. వెంకటేశ్వర్లు కేశవరావు. పి. మంగళపతి [రేడియో గాయకుడు] రంగనాథశర్మగారు.



బలద పుష్టికరము

**ఆనందసుధ**

సమస్త వ్యాధిహరము

●

డాక్టర్

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,

రాజమండ్రి. .... (M.S.M.Ry.)


## పెండ్లి కట్నం రు 20

ఈదూరు కొల్ల వెంకటనాయుడుగారి కుమార్తె వెంకయ్యనాయుడు వెంకటసుబ్బరామానాయుడుగార్లకు వైనంపురం సుబ్బరామానాయుడుగారి పుత్రిక కామమ్మను, ముక్కర సుబ్బరామానాయుడుగారి పుత్రిక రమణమ్మను యిచ్చి యీదూరులో 3 వ తేది జరిగిన వివాహసందర్భమున వెంకటనాయుడుగారు రు 15 లు, ముక్కర సుబ్బరామానాయుడుగారు రు 5 లు కట్నమిచ్చినందుకు కృతజ్ఞులము వధూవరులకువారికు మా యాశీర్వాదములు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు
పత్రికాధిపతి.


**జమీన్ రైతు**

10—8—45 :: శుక్రవారం


## కాంగ్రెస్ పునర్నిర్మాణం

యుద్ధానంతర పునర్నిర్మాణానికి దేశంలో లోకంలో అనేకులు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నారు. యుద్ధసమయంలో, శాంతి వాతావరణంలో మన భాగ్యవిధాత భారత జాతీయ కాంగ్రెస్‌సంస్థ, మనల్ని మనుషులుగా చేసిందది. మనల్ని జగతిలో గొప్పజాతిగా తిరిగి పేర్కొనచేసిందది. ఇకమీద అమెరికా రష్యా లక్కడ. చైనా ఇండియా లిక్కడ అగ్రరాజ్యచతుష్టయమే, అగ్రపంచకం నాస్తి అని మన నాయకమణి జవహర్ లాల్ నెహ్రూ వ్రాసుచ్చినదానిలోని గాంభీర్యాన్ని పరికించండి.

అందుచేత మనకు ముఖ్యమైన పునర్నిర్మాణం కాంగ్రెస్ పునర్నిర్మాణం. విద్యుచ్ఛక్తివల్ల అనేకవిధములైన యంత్రములు నడిచేటట్లుగానే, కాంగ్రెస్ కల్గించిన శక్తివల్ల అనేకసంస్థలు వర్ధిల్లుతున్నవి. రాజకీయంగా, ఆర్థికంగా, విద్యావిషయకంగా, సాంఘికంగా దేశ, గ్రామ సౌభాగ్యసంఘాలు, పాటకపు జనంకలిసిన సంఘాలు ఆశక్తివల్లనే వృద్ధిలోకి వస్తున్నవి.

కాని ఆ శక్తులను తమలో ఇముడ్చుకోలేక పూర్వంలోకొంత 'అతివాద' 'మితవాద' శక్తులకు ఘర్షణజరిగింది. నిజానికి అందరికీ అతివాదమే. కాని డిగ్రీలభేదంచేత, ఒకర్నొకరు పేర్లుపెట్టి పిల్చుకున్నారు. నేడు రైతు, విద్యార్థి, యువజన బృందములపట్ల మహాత్మాగాంధి కాంగ్రెస్‌వాదులకు ఆదేశించిన ప్రబోధం, అన్నిశక్తులను ఇముడ్చుకుని పనిచేయవలసిన అవసరాన్నిగూర్చిన బొంబై కాంగ్రెస్ నాయకుడు శ్రీ యస్. కె. పాటిల్‌గారిపుద్బోధ స్థలాంతరమున మన భావి భాగ్యవిధాతల గూర్చి అశోకమెహతాప్రకటన సమయానుకూలంగా, సందర్భ శుద్ధిగల్గినవై వున్నవి. (చూ. వివరములకు 'జమీన్‌రైతు' ప్రత్యేక కాంగ్రెస్ సంచిక)

కాంగ్రెస్ అసెంబ్లీలు కొంతవరకు ఈ బాటని త్రొక్కినవి. మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నిర్ణయం సర్వత్రా అమలుజరిగి, కాంగ్రెస్‌సేవయే తమవృత్తిగాగణించి కష్టించే దేశసేవకులకు జీవనోపాధిని కల్పించేయత్నం జరిగితే, కాంగ్రెస్ కార్యాలయాలు తప్పకుండా ఉచ్చస్థితిలోకివస్తవి. కొన్నిచోట్ల నేడవి మఠముల క్రింద తయారై వుంటున్నవి. ఈపరిస్థితి సహింపదగినదికాదు. ఎంత త్వరగా అది అంతమైతే అంతమంచిది.

పూర్వపు ప్రతిష్టపైకాక, నేడవలంభించే ఉత్సాహయుతమైన కార్యక్రమంవల్ల మన జాతీయసంస్థగౌరవం, శక్తి పెంపుకావలెను.

# భారతభాగ్యవిధాతలు

1942 ఆగస్టు 9 ఉదయాన సమ్మఅరెస్టుచేసి, గాంధీజీని ఇతరకాంగ్రెస్‌నాయకులనువెక్కడికోచెప్పకుండా తీసుకవెళ్ళి. దేశమంతా ఆందోళనకారణమైన 'గాడీ'లోనే నన్నూ తీసుకవెళ్లి, యరవాడసెంట్రల్‌జైలులో సిటిమ్మాగా వుంచారు. మా బండిని 'విజయశకటం' అన్నాం. 100 దినముల గడువులో విజయం మనకు సంప్రాప్తమని ఒండొరులకు చెప్పుకున్నాము.

మేముండిన జైలుభాగంలో అందరూకలిసి 16 మందివుండిరి. అందులో 5 గురు ముస్లింసోదరులు. అందరం ఒకరి సంస్కృతిని ఒకరు అర్థంచేసుకొని దానికి ఉత్సహించే వాండ్లము. వివిధములైన సంస్కృతులందలి ఉన్నతాశయములను సమన్వయింపచేసి మూత్న. సుస్థిరమైన సమ్మేళనాన్ని కల్పనచేయవలెనని హృదయపూర్వకంగా అందరం వాంఛించేవారము.... ప్రజలవిజృంభించి సాగించిన ఉద్యమం

> ఈరచయితనేక యుద్ధముల ఆరితేరిన యోధ, సాంఘిక సమస్యను గూర్చి అచ్యుత పట్వర్థన్‌తో కలిసి ఈతడు వ్రాసినగ్రంధం 'సాంఘిక సమస్యాత్రికోణం' ఆ విషయంపై బహుగొప్పగ్రంథం. 'కాంగ్రెసు సోషలిస్టు' పత్రికకు ఈయన సంపాదకుడుగావుండెను. స్వాతంత్ర్య సంగ్రామంలో ఆత్మ బలిదాతలగు నవయువకులకు నమోవాకము లర్పిస్తున్నారు.

మూలాన. ఆలోచించి అందరు ఏకలక్ష్యంతో, ఏకధ్యేయంకొరకే కృషిచేస్తారు.

నాయకులుగా కాంగ్రెసులో వుండినవారిని వదలినపుడు, ఈ యువకులను విడిచిపెట్టలేదు. అంతేగాక బయటికివెళ్ళిన ఆ పెద్దలు కొందరు లోపమున్న పిరిచర్యలను ఆశయాలను నిందించడంకూడా జరిగింది. జనప్పటికి పీరు ఆత్మవిశ్వాసాన్ని వీడలేదు. చిత్తస్థైర్యాన్ని గోల్పోలేదు. పండిత జవహర్ లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభాయిపటేల్‌గార్ల వాక్కులే ఆ నవయువకుల హృదయాలను ఆశాభరితుల జేసినవి. తమత్యాగం విఫలంకాలేదని వారికి గట్టిగా తెలుస్తున్నది.

ఉత్సాహంతో, కార్యదీక్షగల్గి, సాహసవంతులై దేశసేవజేసిన యోధులువీరు. ప్రస్తుతం కాంగ్రెస్ తలపెట్టిన పునర్నిర్మాణ ప్రయత్నంలో వీరిని యే విధంగా ఇముడ్చుకొని వెళ్లడం అన్నది గొప్ప సంగతి. వీరి మానసికతత్వం సంగ్రహంగా: సర్ సాంప్రదాయాన్ని గౌరవిస్తారు. అధికులమనకు దాసులుగారు: సమానత్వాన్ని కోరుతారు. కమ్యూనిష్టులంటే మండిపడుతారు. స్వదేశాభిమానంమెండు, అయినా దేశ, కాలములందు మనస్సును ఏకదేశస్థంగానేలగ్నం చేయరు. సహనం, వివేకం, ధైర్యంగల నాయకులను అనుసరించి, ఇట్టి నవయువకులు మన భావి భాగ్య విధాతలు కాగలరు; అమరజ్యోతిని వెల్గింపగలరు. వారికిదే నా అభివందనం.

## అశోక మెహతా

దల్లాలినకార్డ్డే, జైలులో మాలోమాకు పాలసీలలోగల పూర్వపు విభేదములు కొన్నితిరిగి అవతరించినవి. మరి దేశంలో ఇందరుచేసిన త్యాగం సర్వం విఫలమేనా? అదంతా బూడిదలో పోసిన పన్నీరేనా? అని ఆశంకించడం ఆరంభమైనది. కాలంగడిచిన కొలదీ, నెలలు జరిగిన కొలదీ, మనసులు కలియకపోయినా, హృదయములు పరస్పరం సన్నిహితం కాసాగినవి. మానవసేవ, జాతీయవాదం. ఇవి మమ్మల్నందర్నీ ఏకోన్ముఖులను చేసినవి.

ఇంతలో ఉరికంబములనెక్క సిద్ధమై కొందరు యువకులు వచ్చినారు; మృత్యువుతో చల్లాటమాడినారు. వారు భయమెటువంటిదో ఎరగరు. జరిగినదానికి చింతించరు. స్పష్టంగా, గోప్యమేమీ లేకుండా తమ హృదయాలను విప్పి మీముందు పెట్టగలరు; ....1939లో జైలుపాలలో నవయువకుల మానసిక స్థితిని పరిశీలించాను. ప్రపంచంలో మన దేశపు స్థానాన్ని గుర్తించవలెనని ఉత్సహించేవారు. మాండలిక, ప్రాంతీయ సంకుచితదోరణి పోవలెననేవారు. 1943 లో నేను కారాగారంలో కలుసుకున్న యువజనుల చిత్తవృత్తి నాల్గుపాళలుగా వుండినది: చారిత్రక దృక్పధం - మాండలిక, ప్రాంతీయముల సంకుచితతత్వ పరిహద్దులు దేశంలోవలెనే కాలంలో కూడా వుండరాదు. పరివర్తనం పొందుతూవుండే తమదేశాన్నిబట్టి ప్రపంచచరిత్ర పరిశీలన. వారి మానసపీఠి సంపూర్ణంగా స్వతంత్రంగా వుండట


National Press Syndiacate
Copy Right.


# లోకాభిరామాయణం

ఇండియా దారిద్ర్యం వివాదాంశంకాదు. అది నిర్భాగ్యులకు పుట్టినిల్లు. ఎక్కడజూచినా ఎముకలు అరగదీసుకుంటూ, నొసటిచెమటతీస్తూ, ఉన్నురని కష్టించే దరిద్రరైతాంగంతప్ప మరొకరు కన్పించరు.- రామ్సేమెక్డనాల్డ్ 1900 లో. (లేటు లేబర్ బ్రిటిష్ ప్రధానమంత్రి.)

ఆధారం: దివాలా హిందూస్థాన్.

బ్రిటిష్ ప్రభుత్వాలెన్నిమారినా, వారి ఇండియా పాలసీ మారేదిలేదు. రత్నగర్భకు గర్భదారిద్ర్యం తప్పలేదు. సామ్రాజ్యంపుట్టి, దాన్ని కొల్లగొట్టి, బ్రిటిష్ పారిశ్రామికోద్యమం వర్ధిల్లినది. ఆదే బ్రిటిష్ పరిజాస్వామ్యానికి మూలం. అనగా బ్రిటిష్ ప్రజాపక్షాలకునైతం సామ్రాజ్యవాదం తాతలనాటిది, పిత్రార్జితం.

పిత్రార్జితం, వారసత్వపు సంపత్తి ఇత్యాది వైవిధ్యములు ప్రజారాజ్యపు అర్థశాస్త్రానికి హానికరములని బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకులగు సోషలిస్టులమతం బ్రిటిష్ సోషలిస్టులలో మితవాదులని పేరుబడిన ఫేబియను సొసైటీవారునైతం, ఈ మతానికి సర్వత్రా అనుకూలురే. అందువల్ల అఖండవిజయంపొందిన లేబర్‌పార్టీ దేశంలోగల పిత్రార్జిత, వారసత్వముల బాపతునంతా ఊడ్చివేయదలచుకున్నది. ఈ సంకల్పబలాన్నిచూచి ఆమెరికా కుబేరులు, ఇంగ్లీషుధనవంతులు ఆందోళన చెందుతున్నారు.

లేబర్‌పార్టీకిగల పిత్రార్జితములన్నిటిలో సామ్రాజ్యవాదం గొప్పది. దాల విలువగలది: దీనిని గూడా భంజీకరించే సంకల్పశుద్ధి దానికిగలదా? నేటి బ్రిటిష్ ప్రధానమంత్రి 1928 సంస్కరణల కమిటీలో వుండెనని రాయిటర్ విలేఖరి తెలియజేయగా, ఆకమిటీపేరే దేశం బహిష్కరించిన సైమన్ సప్తకమని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు (సత్రంపటలో తిలక్ వర్ధంతిన ఉపన్యాసం) మనకు జ్ఞాపకం చేస్తున్నారు.

లేబర్‌పార్టీకి బ్రిటనులో పన్నుజనమంతా ఈనాడు నబోధుగా వుంటున్నారు. పిండ్లను పీల్చి మునుపు చర్చిల్‌ముఠా దేశాన్ని పాలించింది. కెయిర్‌హార్డీ నాయకత్వాన లేబర్‌బృందం విజృంభించింది. 1900 లో ఏర్పడిన లేబర్ రెప్రజెంటేషనుకమిటీ క్రమేణా లేబర్‌పార్టీగా మారింది. 1906 లో పార్లమెంటులో గల లేబర్‌సీట్లు 29. నలభైఏండ్లు పూర్తికాకపూర్వమే రాజ్యమే పొండ్లదయింది.

గతయుద్ధానంతరం చర్చిల్‌ముఠా (బ్రిటిష్ కన్సర్వేటివులకిదే మా నామకరణం) లేబర్ పార్టీని 'రాంబమోసం' చేసింది. యుద్ధవిరామం అయ్యాకాకతలికే ఎన్నికలన్నారు. లిబరల్ కన్సర్వేటివుల పక్షాలకు హెచ్చుకరలేదు. 1922 లో మళ్లీ ఎన్నికలు జరిగినవి. లేబర్‌పార్టీ ఆ ఎన్నికలలో నెగ్గునని చర్చిల్‌ముఠా భయపడింది. 1917 లో విప్ల

(కొరవ 8-వ పేజీలో)

ఆంధ్రాలో కాంగ్రెస్:

# వెలిగించండి కాంగ్రెస్‌జ్యోతి...

శ్రీవారమాంధ్రదేశ మాకాపనుంచి యీకొన వరకు విహరించిన నాకు ఎల్లెడల గోచరమైన విశేష మేమంటే—ప్రతిచోటా కమ్యూనిస్టుకల్లను కరిగేసి పవిత్రమైన కాంగ్రెస్ గృహంబును పరిశుభ్రపరచు కొంటున్నారు ఆంధ్రకాంగ్రెస్‌వాదులు.

విశాఖజిల్లాలోని కాంగ్రెస్‌వాదులంతా కాంగ్రెస్ కార్యక్రమాన్ని మార్మూల గ్రామాలకుగూడ ఒకే పత్తున గొనిపోవుటకుగాను అంతాచేరి "కాంగ్రెస్ సేవాసంఘం" ఏర్పరచుకున్నారు. ఇది జిల్లాకాంగ్రెసు కార్యక్రమాన్ని నెరవేర్చే పక్కార్లసంఘమె గావి, కాంగ్రెసుకూ, కాంగ్రెస్ నాయకత్వముకు ఎవ్విధంగను పోటీగాలాందు. ఇందుం కనేకమైన పగర్యందీలతో కాన్‌స్టిట్యూషనాయేర్పరచుకొన్నారు. కాంగ్రెస్ కార్యక్రమాన్ని, కాంగ్రెస్‌జ్యోతిని పల్లె పట్టున వెల్గించనున్న వీరికి అవార్యరంగా శుభాశీస్సులొసంగారు.

## శ్యాంబాబు జిల్లాలో

కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఒకపద్ధతిమీద, నడిపే జిల్లాలలో విశాఖఒకటి, కీ॥ శే॥ శ్యాంబాబు నాటి పోయిన అతున్నత జాతీయ సాంప్రదాయబీజం, గౌతు లచ్చన్నచేతిలో పెరిగి, వృత్తిమై అప్పలనాయుడు, రహిమాన్, హరికృష్ణ, మార్చు మున్నగు అనేక జాతీయ వీరయువక ఫలముల నొసంగింది. కాబట్టే యీనాటికీ లచ్చన్న యింకా జైలులోనే మ్రగ్గుతున్నా కాంగ్రెస్ కార్యనిర్వహణంలో అగ్రతాంబూల మందు కోగల్గారు: జై విశాఖకు జై

మొదటినుంచి విశాఖజిల్లా రంగాగారికి ప్రాణప్రదం; రాయలసీమోలయన స్వగృహమేఅనవచ్చు; ఆజిల్లాలప్రజల చూడవిదే, ఆప్రజల కష్టసుఖాలలో భాగం పంచుకోందే ఆయనకు శాంతివుండదు. కాబట్టే జైలునుంచి విడుదలైనవిమ్మట యిప్పటికి రెండు సార్లు విశాఖప్రజలమధ్య ప్రత్యక్షమయ్యారు.

ఆజిల్లాలో కమ్యూనిస్టుకపటం సాగదులెండి: ఐనా అక్కడక్కడా కొక పేరుపురుగు మొలకెత్తి యాదవకులంలోనే మునలకం తెచ్చిపెట్టాలని కూచుంది: అసలు ఆ పేరుపురుగునే చెరిగివేయటానికి ప్రాతిపదిక ఈ"కాంగ్రెస్ సేవాసంఘం" అనవచ్చు

## ప్రజల ఉత్సాహం

గత మాసాంతంలో మూడు నాల్గురోజులు జిల్లా ఆమూలనుంచి యీ మూలకు రంగాగారు పర్యటనచేసినపుడు, అబ్బో: ఆచెక్కడి కోలాహలం! ఆ ప్రజా సముదాయమెక్కడ? వారి సంతోషాతిశయముకు మితమేలేదు. ఏచోటజూచినా వారి నాయకునకు ఘన స్వాగతాలు. వినతిపత్రాలకు అంతులేదు. దారివలో బర్మా కాందిశీకులు మొదలు, వజ్రపుకొత్తూరు, పాయకంపేట, తుని, యలమంచిలి శేనేత కార్మికులవరకు పలాసా, విజయనగరం కాంగ్రెసువారు లుగూడ అంతటా సభలుచేసి, స్వాగతాలిచ్చారు. శ్రీ రంగాగారి యీ పర్యటన ఆజిల్లాలో నూత్న పంచలనంకల్గించింది. శ్రీ రంగాగారితోపాటు చేనేత నేత ప్రగడ కోటయ్యగారును ఆజిల్లా నాయకులున్ను పర్యటనచేసి భావి కార్యక్రమానికి బునాదులు వేసుకున్నారు.

కాంగ్రెస్‌వాదులు క్రమశిక్షణ, ఏకనాయకత్వం, కార్యదీక్షల నలవరచుకోవాలనీ; బర్మా కాందిశీకులు పంఘీభావమును పెంపొందించుకొని, దానిన స్థితిలోగాక స్వతంత్రహోదాలో గౌరవప్రతిపత్తులతో, ప్రభుత్వహామీలతోనేమరల బర్మావెళ్లటం మంచిదని, అవి సాధించుటకు కృషిచేయాలనీ; చేనేతవనివారు ప్రగడవారి నాయకత్వమున "మాయకొలత, నష్టదాయకమౌ సిలింగురేటు విధానముల రెండాదాలని" హెచ్చరించారు.

అక్కడినుండి రైలుమీద రయ్యమని నిడుద్రోలుకు బయలుదేరారు రంగాగారు.

## 'మోరి' అసత్యం?

నేమతిన్నగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలోకి జారాను.

తూర్పుగోదావరిలో రాజకీయసంచలన మంతగా కన్పింపటంలేదు. ఐనా నెల్లూరుజిల్లాకన్నా నయంగానే వుందిలెండి: మోరి గ్రామంలో యువకులు కామ్రేడ్ వెంగమ్మ నాటకాన్ని ప్రదర్శించాలను కొనేవరికి "హతోస్మి" అని లోలోన అనుకుంటూనే కమ్యూనిస్టులు అసత్యం, దుస్పహం, అంటూ దాకా లెత్తారు. అంత అసత్యమేముందయ్యా అందులో: వ్రేలెత్తిచూపలేరు: ఈనాడు కమ్యూనిస్టుల రీతులే అందు ప్రత్యక్షం. అనాటకమసత్యమనేవారు కమ్యూనిస్టులీలలను అసత్యమంటారా లేక పాక్షికతీర్పునే యిస్తారా?

## రాజమంద్రిలో ఇంజనీరింగు కాలేజి

పల్లని గోదావరి పిల్లతెమ్మరలు వీచుచుండ విద్యార్థికాంగ్రెసు ఆ చల్లగాలికి, వీర విజయగానాలాపనం సల్పుచున్నది. పట్టణ విద్యార్థుల కాంగ్రెస్ సభజరిపి, పాంకోదేటి, రివుకుల ప్రభృతుల ఉపన్యాసాలనే వీనుల విందారగించి, నిర్మాణకార్యక్రమ దీక్షనుబూనారు వారంతా.

రాజమంద్రి పౌరులుగూడ ఒకదీక్ష బూనారండోయ్: అహూ! ఇంజనీరింగ్ కాలేజిస్థాపన కవసరమైన డబ్బు దస్కం వసూలుచేయటానికి, ఇతర తాత్రినన్నాహాలు సాగించటానికి, ప్రముఖుల సంఘంగూడ యేర్పడింది. ఆరవసోదరులు మూడవ యింజనీరింగ్ కళాశాలకు మొండిప్రయత్నంచేస్తుండ మనవారు నిద్రమేల్కొని, యీఒక్క ఇంజనీరింగ్ కాలేజినైన సాధించుకోలేరా అన్నారక్కడ చేరిన ఒక ప్రముఖుడు: జై. విజయాభవ:

## ఏలూరు కోలాహలం

అట్లా తిరుగుతూ తిరుగుతూనే పశ్చిమ గోదావరి హద్దులో అడుగుపెట్టా: ఒట్లు గగుర్పాటుచెందింది "ఎమ్‌రెడ్‌జిల్లా" అని దీనికి పేరుపెట్టారట: కాని తీరా లోపలికి అడుగు పెట్టేసరికి "మైకి పటారమే" అనిపించింది. ఒక ప్రముఖ కాంగ్రెస్‌వాది అన్నట్లు "మనబలహీనత, లనైక్యతే, వారిబలం" అన్నమాట నిజమేఅనిపించింది. ఈరహస్యమెరింగియే పశ్చిమ గోదావరిజిల్లా కట్టుదిట్టములు చేసుకుంటున్నది దావిసీదు అర్ధాన్యాని: హనుమతుండంతటివాడు, కార్యదీక్షలో. నిప్పువంటివాడు: తలచుకుంటే ఒక్కటొక్కటిలో కాంగ్రెసుద్రోహుల కాలరాచివేయింపగలడిట్లు. ఈయన దీక్షాబలముకు, ప్రజల సంకల్పబలం తోడైంది ఏలూరు మార్కెట్ రొమ్మితదంతంతో. ఇక కమ్యూనిస్టు యెర్రజండా కంటికికపిపించే యోగమాజిల్లాలో వుండదా అనిపిస్తున్నది ఏలూరు కోలాహలంచూస్తే.

---

## యాచకవృత్తి

—///—

యాచకవృత్తిని నిషేధిస్తూ మద్రాస్‌ప్రభుత్వం చట్టాన్ని చేసింది ఈచట్టంరాకమునుపే చట్టంకొరకుఆందోళనగావిస్తూ, యాచకసమస్యను పరిష్కరించేనిమిత్తం వత్రి వెంకటసుబ్బారావు (నెల్లూరు) ఈక్రిందిసూచనలను చేసివుండిరి. పట్టణపు లిమిట్లలవల 'యాచకగృహం' నిర్మించి అందులో పనిచేయజాలని యాచకుల నందర్నీ వుంచవలెను. వారికి వైద్యవసతిని కల్పించవలెను. దీని ఖర్చునంతటిని ప్రభుత్వాసే భరించవలెను. సాంవత్సరికంగా జిల్లాబోర్డులుకూడా గ్రాంటుల ఈయవలెను. 'యాచకగృహ' వాసులకు మంచి చేతిపనులు, నాణ్యమైన వృత్తివిద్యలు నేర్పించవచ్చును. పట్నవాసులకు యాచకులబాధను తప్పించినందుకు, సంతోషంగా వారు నూటికి ఒక దూపాయువంతున పన్నులో ఎక్కువగాకట్టి, వారు యాచకగృహ నిర్మాణం ఋణం తీర్చుకుంటారని మాఅభిప్రాయం.

---

## ఆంధ్రరైతాంగ విద్యాలయము జమా ఖర్చులు

ఆంధ్రరైతాంగ విద్యాలయము ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు ఆధ్వర్యమున యీ సంవత్సరము ఏప్రిలు 27 వ తేదినుండి మే 31 వరకు ఆచార్య రంగాగారి ప్రధానాచార్యత్వమున నడుపబడినది. మొత్తము 200 మంది విద్యార్థులకుపైగా దేశసేవకులుగా తయారయినారు. వారు ఆంధ్రదేశములో వివిధప్రాంతాలలో వివిధ కార్యరంగములలో చురుకుగా పనిచేస్తున్నట్లు రిపోర్టులు వచ్చుచున్నవి.

రైతాంగవిద్యాలయపు ఆహ్వానసంఘము ఆచారం రంగాగారి అధ్యక్షతను రామానీదు విద్యాలయములో సమావేశమై సన్నపనేని వెంకటసుబ్బయ్యగారు తయారుచేసిన రిపోర్టును, జమాఖర్చులను ఆమోదించిరి.

జమలు:— విరాళాలు: నిడుబ్రోలు రు 131—0—0. తెనాలి రు 571—0—0: పెదవడ్లపూడి రు 191—0—0 యడ్లపల్లి రు 245—0—0. గోవాడ రు 175—0—0 అప్పికట్ల రు 170—0—0. కారంచేడు రు 143—0—0. ఈతేరు 90—0—0. ఈమని 87.0—0. దోనెపూడి 80.0.0. అమృతలూరు 30.0.0. గుంటూరు తా॥ రైతు కాంగ్రెసు 150.0.0. విద్యార్థులవల్ల 1810 రు పందిళ్లపాకల అమ్మకంవలన రు 423.8.0 మొత్తం జమలు 5,480—8—0 రు.

ఖర్చులు:— హాస్టలు. రు 3793—14—6. పందిళ్ల పాకలు. రు 447-1-0: లెక్చరర్లకు వసూళ్లకు ప్రయాణపు ఖర్చులు 300-1-0. పోస్టేజి 73-13-0 స్టేషనరీ 36.8.0. మందులు 11-14-0. పబ్లిసిటీ 81-0-0 రు పత్రికలు రు 5.0.0. మొత్తం ఖర్చులు రు 4749—9—6.

ఖర్చులుపోగా నిల్వ 700.14.6. ఈ నిల్వమొత్తమును రాష్ట్రసంఘమువారికి విరాళముగా ఇచ్చుటకు ఆహ్వానసంఘమువారు నిశ్చయించిరి.

విద్యాలయ నిర్వహణకు అతి వుదారతతో విరాళములు యిచ్చిన పై గ్రామస్తులందరికీ, విద్యాలయపు పాకలకవసరమయిన సుమారు రు 200 లు విలువగల తాటాకును వుచితంగా యిచ్చిన కావూరు రైతులకును, 10 రూ. తాటాకును వుచితంగాఇచ్చిన గాయంవారిపాలెం రైతులకునూ, మా పిలుపునంగీకరించి వచ్చి వుపన్యాసాలిచ్చిన పెద్దలకూ, కార్యనిర్వహణంలో తదితరంగ సహాయం చేసినవారికందరికీ ఆహ్వానసంఘముతరవున, రాష్ట్ర రైతుకాంగ్రెస్ తరవున కృతజ్ఞతాభివందనాలు. ఈ సంవత్సరములో కొందరు వుపన్యాసకులు ప్రయాణపుఖర్చులు తీసుకొనకనే వచ్చిరి. వారికి మా ప్రత్యేకాభివందనాలు.

---

## ఆంధ్ర సంపాదకసంఘం

—:0:—

15 ఆగస్టు సాయంకాలం 6 గంటలకు బెజవాడ పూర్ణానందపేటలోయున్న "కృషి" పత్రికా కార్యాలయంలో ఆంధ్రపత్రికా సంపాదక సంఘవర్గం సమావేశమగును. అందలి చర్చనీయాంశములు:— మహాసభ కార్యక్రమనిర్ణయం. గత సాంవత్సరం జమాఖర్చు, కొత్తసంవత్సరం లంచనా, కార్యదర్శి పెట్టు ఇతరవిషయములు.

చి. సత్యనారాయణాచార్య,
సంయుక్త కార్యదర్శి.

---

## విశాఖ క్షామనిధి

విశాఖ క్షామనిధికిగాను నెల్లూరుజిల్లా కమిటీవారు వసూలుచేసిన చందాలుమొత్తం తే 27—7—45 ది జమీన్ రైతుపత్రికలో ప్రచురించబడిన రు 487.13.0 గాక, నాయుడుపేటనుండి శ్రీ దేవరా చెందురామయ్యగారిద్వారా వసూలుచేయబడినది రు 65—4—0 లు. ఇంకను కొన్నిపట్టణములనుండి చందాలు రావలయును. అవిరాగానే మొత్తము తిరిగా క్షామనిధికి పంపబడును. ఇప్పటికి నిల్వ రు 85—4—3.

నెల్లూరు,
7—8—45. సి. యస్. గుప్త.


ఉబ్బసముతో బాధపడువారికి నాసలహా ఇదే



తాత్కాలికంగా ఉపశమనము కలిగించే మందులను వాడటం చాలా పెరనష్టం"

అప్పటికప్పుడు వెంటనే గుణమిచ్చుటయే గాక, ఉబ్బసవ్యాధియొక్క మూలకారణములను రూపుమాపి శాశ్వతంగా నయము చేయువది పురోహిత్‌వారి శ్వాసహరి మాత్రమే. శ్వాసహరిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గుపోయి, శ్వాసదారాళమగుటయేగాక, జీర్ణకోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గిపోవును.

ఉబ్బసము, ఊపిరి సలుపకుండుట, నరుము నొప్పి, గొంతుకలో నసకలిగించు దగ్గు, మొదలగు గుండెజబ్బులకు శ్వాసహరి (నీలిరంగు ప్యాకెట్లు) ను వాడుడు. మలబద్ధకము, షుగరు తేపులు, వీటిచే బాధపడు ఉబ్బసవ్యాధిగ్రస్తులగువారు శ్వాసహరి కాంపౌండు (ఎరుపురంగు ప్యాకెట్లు)ను వాడుడు.

అందరుకెమిస్టులవద్దను, 3, 6, 12 డొస్సుల సైజులలో, రు 3-6-0, 5-12-0, 10-0-0 లు ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:—
మెసర్సు: అప్పా & కో, త్రైనాలజారురోడ్డు,
,, శ్రీ క్రిష్ణన్ బ్రదర్స్, తంబుచెట్టిపేట
,, అమృత రత్నాకర ఫార్మసి.
గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేయువారు:
డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,
కొల్హాపూర్.



PUROHIT
SHWAS-HARI

లెప్రసీ క్యూర్
(రిజిష్టర్డు)





సవామేహా, కుష్ఠు, బొల్లి, మొదలగుసర్వ చర్మవ్యాధులకు గ్యారంటీచికిత్స.

చికిత్సకుపూర్వం చికిత్సానంతరం
లక్ష్మీ అండ్ కో., (రిజిష్టర్డు)
H. O. వాల్తేరు R. S. • తపాలాపెట్టె137.
గాంధీనగరం, బెజవాడ, మదరాసు.

ఇనుపపెట్టె కావలెను

వివరములు యీక్రింది చిరునామాకు తెలుపండి.

C 2. C/o జమీన్‌రైతు, నెల్లూరు.

డాక్టర్ పెంచల్స్
చర్మరంజన్
(రిజిష్టర్డు)
చర్మరోగములకు
చర్మరంజన్‌డిపో నెల్లూరు

సుధాచంద్రిక.
"అన్ని శగిలను అద్భుతముగ తగ్గించును"
అన్ని షాపుల దొరకును.
శీనసముద్రం ఫార్మసీ, రాజమంద్రి.

## ఇంద్రజాల మహేంద్రజాలం

ఈగ్రంథంలో యోగదృష్టి, యంత్రములు, గారడి, హస్తలాఘవం, పేక తమాషాలు, మనుష్యుని మాయంచేయుట, మామిడిచెట్టుపుట్టించుట జీవమార్పిడి, శరీరంలేనితల మాట్లాడుట, గాలిలో మనిషునిలుపుట, మొ॥ వినోదవిద్యలున్నవి. దీనిచే మేజిక్ చేయగలరు. వెల రూ 4.

వి. పి. గా పంపము, దబ్బు ముందుపంపండి.

క్లో. వి. అర్. జనార్దననాయుడు, ఒంగోలు.



## పాడి పేటస్టోర్సు ★

నూతనవస్త్రాలయం

(సౌందర్యమహల్ ప్రక్కన)

— ట్రంకురోడ్డు - నెల్లూరు. —

మావద్ద అన్నిరకములు పట్టు, నూలు, చీరలు పంచలు, కండువాలు, యితర రకములు సరసమైనధరలకు లభించును.

తమరాకకు యెదురుచూచు: మీమిత్రుడు,

కె. చంగయ్య శెట్టి.



వెల స్వల్పం! ఫలమధికం!

## నవసంజీవి మాత్రలు

మేహం, కొరుకు, బట్టంటు, మూత్రంవెంట రక్తముపడుట, తెలుపు, యెరుపు, పసిమి, శగరోగములు హరించును.

20 మాత్రలు సీసా 1 కి 2—0—0.

యన్. వి. శాస్త్రి అండ్ కో.,

మున్నవరం, పెరిదేపిపోస్టు. (వయా) ఒంగోలు.



నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

## దివాకర స్టోర్సు

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.



## ఇండ్ల స్థలా లమ్మకం.

★

నెల్లూరు దండాయుధపురంలో వి.ఆర్. కాలేజి ఎదుట, క్లబ్బుకు దక్షిణం. ట్రంకురోడ్డుకు పడమర 155 అంకణాలు, ట్రంకురోడ్డుకు తూర్పున 38 అంకణాలు అమ్మబడును. అన్నిటికీ వసతి.

వివరాలకు:— సి. జి. లక్ష్మణ్ (బి. కాం)

C/o స్టాండర్డు మైకా కంపెనీ, గూడూరు,



## * మూర్తి స్టోరు *

ట్రంకురోడ్డు : : నెల్లూరు

★

మావద్ద నాగరికమైన అన్ని రకముల మిల్లు నేతబట్టలు గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు దొరకును.




ఈ రోజులలో వచ్చేడి

## క్షయ, ఉబ్బసం, దగ్గు, దమ్ము

శ్లేష్మం పడుట, పిల్లికూతలు, జ్వరం, రాత్రి నిద్రపట్టనివారికి అమోఘంగా 3 రోజులలో గుణం చూపుటకు గ్యారంటీ, 10 రోజులకు మందు రు. 10. వి. పి. 0—12—0 పైకం ముందుగా పంపవలెను, జవాబుకు కవరు నంపవలెను.

డా. రత్నం & సన్సు, మెడికల్ హాల్ 252 వి. మలక్ పేట, హైదరాబాదు, దక్కన్.








## పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15, నృసింహుసిన్నైవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందుల షాపులందోను దొరకును.


# ఆంధ్రులు ఏకమౌతారా?

(3-వ పేజి తరువాయి)

ఆదోరణిని మేమామోదింపజాలమని ఆ కాంగ్రెస్ నాయకులిరువురు ప్రకటించి, ఆంధ్రుల గౌరవమన్ననలకు పాత్రులయ్యారు.

కాని ఈసందర్భంలో ఒరియావారికొక చిన్న హెచ్చరిక. విద్యావిషయంలోనూ ఆంధ్రులను అష్టకష్టాల పాల్జేస్తున్నారు. ప్రభుత్వోద్యోగాలల్లో, ఆంధ్రులధికంగావున్న ప్రాంతాలలోగూడ, ఆంధ్రభాష నేర్చుకోవటానికి ఆంధ్రుడు నోచుకోలేదా? అంతర్జాతీయ నీతి. నియమాలననుసరించియైన, ఆంధ్రులకు కనీస సౌకర్యాలు కల్పించటానికి యింకేమాత్రం తటపటాయించినా, ఆంధ్రుడు సహింపజాలడు.

ఆంధ్రుల కంగీకారంగానిరీతి, ఆంధ్రులకన్యాయం జరుగుతుంగ నిర్ణయమైన ఒరియా సరిహద్దుల పునర్నిర్ణయము జరుగాలను వాదముకు మీరే మార్గం జూపెడవారౌతున్నారు. ఇక ఆంధ్రలోకం మీయాగడమును సహింపదు.

ఈచిక్కులన్నిటికీ చిట్కా—మందొకటే. అది ఒరియాలోని ఆంధ్రజిల్లాలు, ప్రాంతాలు తిరిగి ఆంధ్రరాష్ట్రంలో చేరిననాడే అక్కడి ఆంధ్రులచిక్కులు గట్టెక్కగలవు. కాన ఆంధ్రమహాసభ, యీకార్యసాఫల్యముకై, నిరంతరాందోళనకు గడంగవలెనని హెచ్చరించుచున్నాము. అలస్య మమృతం విషం. శుభస్య శీఘ్రం.

## బడిపిల్లలు - పంతుళ్లు

చదువుకుందామనే ఆత్రంకొద్దీ ప్రతి హైస్కూలు కాలేజీనిండా విద్యార్థులు మూగారు!

కాని పాపం వారేంచేస్తారు! చదువుకోటానికి పుస్తకాలుండేగా!

స్కూలుఫైనలు విద్యార్థులకు యీయేడు యింగ్లీషు, తెలుగు సిలబసుమార్చారు. పాఠ్య గ్రంథాలు మారినాయి. కాని పుస్తకాలు యింతవరకు అన్ని హైస్కూళ్ళవిద్యార్థుల హస్తాలను అలంకరించలేక పోయినాయి. ఎక్కడకు వ్రాసినా పుస్తకాలు దొరకటంలేదనే జవాబు!

అలాంటిపరిస్థితిలో ఆ పిల్లకాయలు, ఏమి చదివేట్లు! అయ్యవారలేమి చెప్పేట్లు! హైస్కూళ్లతెరచి రెండుమాసాలు కావచ్చినా, పుస్తకాలే యింకా దొరక్కపోతే, నిర్ణయింపబడిన పోర్షనంతా పూర్తి చేయటం ఏడు మాసాలలో సాధ్యమయ్యేపనా! తొమ్మిదినెలలు చెప్పినా తీరవిచదువును ఏడుమాసాలలో వ్యంటున్న పూర్తిచేయుటయూ దుస్తరమే. పిల్లలు చదవటమూ కష్టసాధ్యమే. ఈ పరిస్థితి వెంటనే మారనిచో దీనిఫలితాన్ని 1946 మార్చిలో స్కూలుఫైనలు విద్యార్థులనుభవించకతప్పదు.

ఎవరో చేసిననేరానికి ఇతరులను శిక్షించటం న్యాయసమ్మతంగాదుగదా! కాబట్టి వెంటనే ఇంగ్లీషు తెలుగు పుస్తకాలలో అధికారులు కొంత పోర్షన్ తగ్గించటం మంచిది; అవసరంగూడ. నెల్లూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ యీవిషయమై ఆందోళన ప్రారంభించింది. ఇతరజిల్లాల విద్యార్థులుగూడా ఆ కేకనందుకుంటున్నారు; మీరు పుచ్చుకుంటారు.

"న్యాయానికి, పెద్ద చిన్న తారతమ్యంలేదు"గదా! కాబట్టే కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘీభావపరిషత్ప్రథమాసును విద్యార్థుల పక్షమువలంబించి, అట్లే (పోర్షన్ తగ్గించాలని) తీర్మానించారు. కర్నూలువారు యితర ఉపాధ్యాయులకు, నెల్లూరువారు యితర విద్యార్థులకు మార్గదర్శకులైరి. అధ్యాపక, అధ్యేయుల సంఘీభావం ద్వారా, న్యాయమైనకోర్కె, ఈదేశ్య ఆందోళనను విజయవంతమొనర్తురుగాకయని ఆశిస్తున్నాం.

## మద్రాస్ శాసనసభ

"బహునాయకత్వం; బహునాయకత్వం"— ఇది ఆంధ్రదేశవిశిష్టత! ఇన్నిసంవత్సరాల అనుభవం, పరాయిరాష్ట్రాల దోకలమాదిరైన ఆంధ్రులం గుణపాఠం నేర్చుకోజాలకున్నామంటే, అది మనదౌర్భాగ్యమని చింతిల్లవలసిందే!

వెనక (1937) మద్రాస్ శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆంధ్రపుత్రునకే దక్కియుండవలెనే! కాని ఆంధ్రులలోని అభిప్రాయభేదములవల్ల ఆనాడు అదిలభించక పోయింది!

ఈ విషయమై రాద్ధాంత, సిద్ధాంతాలీనాడు అనవసరం. గతాన్ని విస్మరింతాము. ఆశాదృక్కులతో ముందుకు చూదాం. సి.ఆర్. (రాజాజీ)కుమాత్రం ఆనాయకత్వం దక్కు భాగ్యం కన్పించలేదు. 1942 మార్చియే మొదలు—కాంగ్రెస్ లో ఆయనపక్షం వెనుముఖం పట్టింది.

రాజాజీ విషయంలో రెండు అర్థంతున్నవి. 1. శాసనసభల్లోనే ప్రైముఖ్యం; 2. కాంగ్రేసు పెద్దలలోనే అభిప్రాయంభేదం. కాన కాంగ్రెసులగ్రశ్రేణియందునిల్చిన ఆంధ్రకూటుల నాయకవివరించుటే ధర్మం సుమా!

మనలోమనం కీచులాడుకుంటే, "పిల్లపోరు, పిల్లపోరు పిల్లితీర్చినట్లవుతుంది" అనియ ప్రత్యక్షం. ఉప్పరిపన్యాసకత్వమూ ఇంకాఎంతకాలం ఆంధ్రదేశం మొకాన రాసిపెట్టి యుండాలి? ఆంధ్రకంకలిని అనాపటిగ్రాతను తుడిచిపారేదాం; మద్రాస్ శాసనసభలో ఆంధ్ర నాయకత్వం స్థాపింతాం; "జై ఆంధ్రపుత్రులకు జై" అందాం!

## బొంబై ఆంధ్ర యువజన సంఘం

ఈసంఘ యాజమాన్యాన జరుపబడిన మహాసభకు పేరిని ఆహ్వానసంఘ సభ్యులుగా ఎన్నుకోవడమైనది.

శ్రీ బుర్రా వెంకటప్పయ్యగారు, శ్రీ ఉపద్రష్ట సత్యనారాయణగారు, శ్రీడి. సత్యనారాయణగారు, మారత్తవేణుగోపాలరావుగారు, శ్రీ దిట్టకవి కొండయ్యగారు, శ్రీ చావలి నాగేశ్వరరావుగారు, శ్రీ భైరవరసు హనుమంతరావుగారు, శ్రీ యస్. ఎల్. సీలంగారు, శ్రీ పూళ్ల నరసింగరావుగారు, శ్రీ ఎమ్. భీమసేనరావుగారు, శ్రీ తాతా శ్రీరాములుగారు, శ్రీ అత్యం సూర్యంగారు, శ్రీ శిష్టా వెంకటరావుగారు, శ్రీ డి. వి. ఎల్. ఎన్. రావుగారు, శ్రీ గోవిందకృష్ణయ్యగారు. ఈ సభకు సర్ విజయాగారో, డాక్టర్ సర్ ఎస్. రాధాకృష్ణయ్యగారో, డాక్టర్ సర్ సి. ఆర్. రెడ్డిగారో, కొంతి వెంకటరామమూర్తిగారో అధ్యక్షత వహించెదరని తెలియుచున్నది. అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శులను ఇదివరకే ఏర్పాటుచేసుకుంటిమి. (చూ. జమీన్ రైతు 6-7-45 తేది)

ఈసభయొక్క ఆశయములు:- 1. బొంబాయి రాష్ట్రమందలి ఆంధ్రుల ఉన్నతి, అన్యోన్యతలను పెంపొందించుట. 2. ఒండొరులకరిసికొని, పరస్పర సహాయకారముల నొందుట. 3. ఒక కేంద్రస్థానము నేర్పరచి, అచట భవనము నేర్పరచుకొనుట. 4. ఆంధ్ర విద్యాలయమును, కేంద్ర గ్రంథాలయమును స్థాపించుట. 5. ఆంధ్ర సహకారసంఘములను నెలకొల్పుట. 6. సహకారపద్ధతిని భవనములనిర్మించి, వలసవచ్చిన ఆంధ్రులకందరికి ఒకేచోట నివాస మేర్పరచుకొనుట. 7. ఆంధ్ర క్రీడామండలమును (Andhra sports club) నిర్మించుట. 8. ఆంధ్ర లలితకళాశాలను స్థాపించుట. 9. చేతివృత్తముల సంస్థను నెలకొల్పుట. 10. ఆంధ్రదేశమునందు ఉత్పత్తియగు వివిధ వస్తువులకు బొంబాయి రాష్ట్రమునందు విక్రయస్థలముల నేర్పరచుటకొక సంస్థను నిర్మించుట.

చందాయి:- ఆహ్వాన సంఘసభ్యులకు రు 10 ప్రతినిధులకు రు 3 చొప్పున నియమించబడినది. బొంబాయి ఆంధ్ర యువజనసంఘమువారు తాము తలపెట్టిన ఈ ఉద్యమమునకు ఆంధ్రులందరు తోడ్పడగలరని విశ్వసించుచున్నారు.

## గన్నవరం

మాచిరాజు నరసింహారావుగారి అధ్యక్షతన గన్నవరం తాలూకా ఎయిడెడ్ స్కూల్ టీచర్ల సభ జరిగింది. కరువుభత్యం 16 రూ. చెయ్యాలనీ, హైయరు ఎలిమెంటరీ స్కూళ్లలోని తెలుగు పండితులకు సెకండరీగ్రేడ్ జీతం యివ్వాలని కోరారు. కె. వెంకటప్పయ్యను కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

## జపాన్‌పై రష్యాయుద్ధం

జపాన్‌పై రష్యా యుద్ధం ప్రకటించింది. ప్రారంభించింది. గురువారంనాడు మంచూరియా మీదకు రష్యాసైన్యాలు దూకి 9 మైళ్లు ముందుకు నడిచాయి.

మిత్రులు అటంబాంబు అనే ప్రయోగాస్త్రం ప్రయోగిస్తున్నారు.

## నెల్లూరుముచ్చట్లు

(2-వ పేజీ తరువాయి)

వారికి కావలసిన గు ర్తు దొ ర క నే లే దు. బలహీనులు. పె ద్ద మ ను ష్యు లు. స్త్రీ లు. ఆపార్టింతానికి పోవడానికే సార్థ్యంకాలేదు. ఈ వర్ధతివల్ల యేమాత్రం ప్రయోజనంలేదు. అందరికి అందుబాటయ్యేమార్గం ఆలోచిస్తే మేలుగాని లేకుంటే యేపద్ధతిగూడ సవ్యమైందిగా కనిపించదు. జిల్లాలధికార్లు ఆయా జిల్లాప్రజల అవసరాలను తీర్చడం విధిగాబట్టి తత్పరత్వతకు పూను కోవడంఅవసరం

## అజ్ఞాత అభిమన్యులకు జోహారు

"దా స న త్వ మ ను పద్మవ్యూహమును ఛేదించుటకు పూనుకొని, ఆ పద్మవ్యూహానికే అనువుల నర్పించిన నాటి వ్యరవీరులకు జోహారు లర్పించటం మన పవిత్రధర్మం"

"అనాటిప్రజల దర్శ్యలను అల్లరులనీ, విధ్వంసక చర్యలనీ, పంచమాంగదళం పనులనీ ఆత్మాభిమానం గలవారెవ్వరూ అనజాలరు.

బ్రిటిష్ ప్రభుత్వంగూడ అల్లనజాలదు! ఈ దేశంతో—అంటే ఆ తిరుగుబాటుదారులతో నే—ప్రభుత్వం రాజీకుదుర్చుకోవలసివచ్చింది" అంటూ తివ్వరాజువారిసత్రంవద్ద జరిగిన అగష్టు వీరసంస్మరణసభలో నిన్న శ్రీ బెజవాడగోపాలరెడ్డిగారుపన్యసించారు. సభకు వచ్చిన ఆ వెయ్యిమంది ప్రజలు అధ్యక్షుని ఆజ్ఞానుసారం రెండు నిముషాలు నిశ్శబ్దంగానిలబడి, మృతవీరులకు తమ జోహారు లర్పించారు.

## వర్తక గుమాస్తాల సంఘ సభ

వర్తక గుమాస్తాల సంఘం: స్టోన్‌హౌస్‌పేటలో మిడిలిస్కూలు ఆవరణంలో సభ జరిపినారు శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు పైడా సుబ్బరామయ్య. బి. రామమూర్తి, వెలిశెట్టి సుబ్బరాయశెట్టి, చుండి జగన్నాథంగారలు ప్రస్తుత రాజకీయములనుగూర్చి క్లుప్తముగా ముచ్చటించి సంఘసభ్యుల కర్తవ్యమును గురించి మాట్లాడిరి.

తక్షణమే అంగళ్లు దుకాణాల సంఖ్య, గుమాస్తాల సంఖ్య, వారిలోగల తరగతులు, జీతముల తారతమ్యములు, పనిగంటలమొత్తం ఈ వివరములను సేకరించవలెనని తీర్మానించుకోవడమైనది.

## పాదుక

అనాథ శిశురక్షాలయ సహాయార్థం 4 తేది పాదుక, అర్ధాంకి, రాజేశ్వరి. సూరిబాబు, మోదుకూరు. బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఖర్చుమాత్రం తీసుకొని యీ నటవర్గం సహాయపడ్డందుకు ధన్యవాదాలు. ఈ నాటకంలో దశరథుడు, కైక, ఉత్తమంగా నటించారు. "అర్ధాంకిపద్యాలు చదివే ఫక్కీ బాగున్నది, ఇతరులు వీరిని అనుకరించవని వేడుకుంటాను, రు 1500 మిగిలింది.

## ముగ్గురు మరాఠీల ప్రారంభోత్సవం.

ఘంటసాల బలరామయ్యగారి ప్రతిభ.

ముగ్గురు మరాఠీల ప్రారంభోత్సవం యీ దినం (10 తేది) మద్రాసు న్యూటోన్‌లో జరుగబోతున్నది కన్నాంబ, రాజరత్నం, కమలాదేవి. కామాక్షిదేవి. కుమారి, డా॥ గోవిందరాజుల సుబ్బారావు, నారాయణరావు, నాగేశ్వరరావు పాత్రధారులు. ఈ మాటు ఆకాశగమనంలో పోతున్నదన్నమాట"పత్రిక."

జయమగుగాక!　　— జమీన్ రైతు.

## శ్రీకృష్ణరాయబారము

నెల్లూరు మోటార్ లేబర్ యూనియన్ సహాయార్థం పురమందిరంలో తే 20 దిన. మోటార్ పనివారందరూ, సానుభూతిగల పౌరులు తోడ్పడ ప్రార్థన.

మహమ్మద్ అబ్దుల్‌సలాం, కార్యదర్శి,
నె. జి. మోటార్ లేబర్ యూనియన్.

## ప్రకాశంపంతులుగారు వస్తారు

—:o:—

10 వేల వసూలు కావలెను.

శ్రీ ప్రకాశంపంతులుగారికి నెల్లూరు జిల్లాలో ఘనమైన స్వాగతము ఇయ్యవలసియున్నది. పది వేలు వసూలుచేసి వారికి సమర్పించవలెనని ప్రజల సంకల్పము. నెల్లూరు న్యాయవాదులు, జిల్లాకాంగ్రెసు అసెంబ్లీ, జిల్లా రైతుసంఘము, జిల్లా జమీన్ రైతు సంఘము, జిల్లా విద్యార్థి కాంగ్రెసు, జిల్లా కార్మిక. గుమాస్తాల. హోటళ్ల. మోటారు పనివారల, అచ్చు పనివారల. వ్యాపారస్థుల, ముద్రణాలయముల, ఆర్టిస్టుల సంఘాలవారు శక్తివంచనలేక ఆంధ్ర నాయకునికి కానుకల సర్పించెదరని విశ్వసించుచున్నాను.　　వెన్నెలకంటి రాఘవయ్య.

## వెంకటగిరి కేసులు

పట్లావారిపాలెం రైతులపై మామిడికాయలు దొంగతనముగా కోసినారని పెట్టబడిన కేసు 14-8-45 తేదికిని, కోటంవేడు రైతులపై అడవిలో దొంతవముగా మందలను కొట్టినారని పెట్టబడిన కేసు 14-8-45 తేదికిని. పాలవోలు రైతులపై వందిలెగుంటలను దొంగతనముగా నరికినారని పెట్టబడినకేసు 14-8-45 తేదికిని, పంజాం రైతులు దొంగతనముగా కొయ్యలు కొట్టినారని పెట్టబడిన కేసు 14-8-45 తేదికిని. మాటుమసుగు రైతు అడవిలో ఎండుపేళ్లు, కొమ్మలు కొట్టినారని పెట్టబడిన కేసు 14-8-45 తేదికిని. పాలవోలు రైతులు రాజాగారి అడవి మనుష్యులను కొట్టినారని పెట్టబడిన కేసు 21-8-45 తేదికిని. పలుగోడు రైతులు చెరువులోని చేలను దొంగతనంగా పట్టినారని పెట్టబడిన కేసు తే 9—8—45 దీకిని. పలుగోడు రైతులు రాజాగారి వుత్తరువు లేకుండా మేకలనుమేపి దౌర్జన్యముగా అడ్డగించుకొని తోలుకొని పోయినారని పెట్టబడినకేసు 9-8-45 తేదికిని. యూతలూరు రైతులు చెఱ్వులోనిచేపలను దొంగతనముగా పట్టినారని పెట్టబడినకేసు 9-8-45 తేదికిని వాయిదాపడియున్నవి.

పై కేసులలో పలుగోడు, యూతలూరు చేపల కేసులను, పంజాం కేసును చార్జిచేసియున్నారు.

—మా. వి:

దావాతీర్మానం అయ్యేవరకు

## భూములు కొనకండి

★

నెల్లూరు సబ్‌జడ్జికోర్టులో

O. P. No. 37 of 1945

వాది (పిటిషనరు) పాతి మున్నిసాబేగం

ప్రతివాది (రెస్పాండెంటు) మహమ్మద్ మామూర్ హుసేనావరోకి పురవ్ ఖాన్ ఖాషాసాహెబ్.

యిందు క్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా భూములలో యీ నెంబరు వాదికి సగభాగం హక్కువున్నదనిన్ని సదరు సగభాగమును వాదికి పంచి యివ్వవలసినదిగానున్నూ యింకా యితర పరిహారములు యివ్వవలసినదిగా కోరుచూ వాది పావరు దావా దాఖలు చేసివున్నది. కాబట్టి సదరు దావా తీరుమానం అగునంతవరక్కు సదరు షెడ్యూలు దాఖలా భూములను ప్రతివాది (రెస్పాండెంటు) వల్ల యెవరైనా విక్రయములుగాని అడమానములుగాని కవుల్లుగాని పొందకూడదు. అట్లు చేసుకొనిన యెడల అవి చెల్లవు.

అస్తి షెడ్యూలు.

I. నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా నెల్లూరు సబ్‌రిజిష్ట్రారులో చేరిన నెల్లూరు తాలూకా నెల్లూరుగ్రామంలో కోఆపరేటివ్‌బ్యాంకు వద్దవుండు యినాం టైటిల్ డీడ్డు నె 1522 రు మాగాణి సర్వే నెం. 1576/475 రు య 0-53½ ట్లు.

సర్వే నె 1576/475 రు య 4-20½ ట్లు
,, 1576/474 రు య 0-26 ట్లు
,, 1576/473 రు య 5-94 ట్లు
,, do 0-48 ట్లు

II. డిటో మూలపేటలోవుండు యినాం టైటిలు డీడ్డు నె 1522 రు

సర్వే నెం 145 రు య 1-50 ట్లు
,, 157 రు య 3-40 ట్లు
,, 107 రు 1-04 ట్లు

య 6.94 ట్లు

వి. రామస్వామయ్య,
వాది (పిటిషనరు) అడ్వకేటు.

నెల్లూరు వినాయక సినిమాలో
ప్రారంభము
18-8-45　శనివారం
శ్రీ రాజరాజేశ్వరివారి
పాదుకా
పట్టాభిషేకం
★
: తారాగణం :
★ అర్ధాంకి　★ సి. యస్. ఆర్,　★ బందా　★ కొచ్చర్లకోట
★ రఘురామయ్య　★ పారుపల్లి సోదరులు　★ ఆరణి
★ కన్నాంబ　★ పుష్పవల్లి　★ కోటిరత్నం　★ కల్యాణి
★ శేషమాంబ　—　★ చంద్రకళ
★
ప్రసిద్ధ తారాగణము - అద్భుతమైన సెటింగులు
అమూల్యాలంకారములు — మధుర గానము
సాంకేతిక ప్రజ్ఞా ప్రదర్శనము
★
డైరెక్టర్:
కె. నాగభూషణం
జెమినీ స్టూడియోలో నిర్మాణము
చమ్రియా రిలీజ్
*Distributors for Andhra Ceded & Nizams:*
CHAMRIA TAKIE DISTRIBUTORS
MADRAS · · BEZWADA · · GUNTAKAL · · SECUNDARABAD

# లోకాభిరామాయణం (4-వ పేజీ తరువాయి)

వానంతరం సోవియట్‌రష్యా విజృంభణవల్ల, లోకమంతటా సోషలిజంవల్ల మరలిన దృక్పథం లేబర్ పార్టీని అమితంగా బలపరుస్తుందని గ్రహించి, 'జినో వీవ్ లేఖ'ను కల్పనచేసి ఆ అపవాదాన్ని లేబర్ పార్టీనెత్తిన రుద్దివేసి చర్చిల్ ముఠా తెప్ప దేవుచేరింది. జినోవీవ్ (నేటియన 'పైరంతపానుడు' స్టాలిన్ చేతిమీద పతించి— అస్తావిష్యంగా ప్రవర్తించినందుకు అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ ఇక మూడేండ్లనాడు స్టాలిన్‌వాదాపే అంతర్ధానం గావింపబడెను) (?) కార్యదర్శిగా వుండెను. ఆతడు బ్రిటిష్ లేబర్‌పార్టీకి విప్లవం బ్రబోధిస్తూ, 'రుష్యా'లో సహాయాన్ని వాగ్దానిస్తూ లేఖవ్రాసెనని అపవాదపు సారాంశం. విప్లవమంటే బెదిరిన అనాటి బ్రిటిష్‌ప్రజలపై ఈమంత్రం పారింది.

పరిమిలాన లేబర్‌పార్టీ అనుయాయులలో మితవాద, అతివాద, మధ్యతరంవాద, సామ్రాజ్యవాద, సామ్రాజ్యవిరుద్ధ కక్షలు అనేకంబయలుదేరి పార్టీ చిలువలు పలువలైపోయింది. 1000 లో సహకార సంస్థలు, కార్మికసంఘాలు, తదితర సోషలిస్టు పక్షములు అన్నికలిసికట్టుగావర్తించి లేబర్ పార్టీకి పునాదివేసినవి. అనాటి దానికోరకై అభ్యుదయమైనవారి కీ.శే. పంజాబ్‌కేసరి లాలా లజపత్‌రాయివంటి వారలను ఆకర్షించినది. మనదేశంలో ట్రేడ్ యూనియన్ (కార్మికసంఘ) ఉద్యమంకూడా ఆప్రభావంమూలాన గత యుద్ధానంతరం వర్ధిల్లినవి. అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ మహాసభలలో చిత్తరంజన్‌దాస్, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, దీనబంధు ఆండ్రూస్, ప్రభృతులు అధ్యక్షస్థానమలంకరించినారు. (కడకటి కమ్యూనిస్టుల పాలబడి సమయానికి కొంపముంచిందనుకోండి! గాంధిబృందం నిర్మించిన 'మితవాది' అహ్మదాబాద్ కార్మికసంఘమే మన పరువు కాపాడిందనుకోండి. అది వేరేవిషయం.)

క్రమేణా లేబర్‌పార్టీకి దారయవాదం, సామ్రాజ్య పక్షపాతం హెచ్చయి సోషలిస్టు తిర్వాహం తగ్గుటంమూలాన, దేశంలోని పక్షములలో అగ్రస్థానానికి బదులు కడపటిస్థానాన్ని పొంది స్వామిద్రోహానికి పర్యాయపదమై పల్గురినోళ్లనాని, నానాభ్రష్టు పట్టింది. ఇంతలో కమ్యూనిస్టులతో కీచులాట. సోవియట్‌రష్యాకు, లేబర్‌పార్టీ ముఖ్యులకు మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమండడం. ఈ అధ్యాయాలన్నీ గడిచి, లేబర్‌పార్టీ చివరకు తన ప్రథమస్థానాన్ని, అమితగౌరవప్రదమగు స్థానాన్ని, అత్యంత దారిద్ర్యకప్రాముఖ్యంగల వాతావరణంలో పొందినది. అన్ని సోషలిస్టు సంస్థలు, సహకారబృందములు, కార్మికసంఘములు లేబర్‌పార్టీకి అండగా నిల్చున్నవి. పల్లెవాసాల మధ్యతరగతిజనం, రైతాంగంలో జనసామాన్యం అంతా లేబర్‌పార్టీనే బలపరుస్తున్నవి. చూడాలెమరి ఏంచేస్తుందో లేబర్‌పార్టీ ఈపర్యాయం!

ఒకపని ఇప్పుడే జరిగింది. ఇండియా ఆఫీసు ఆట్లనే వుంచబడినది. పెతిక్ లారెన్సుఅనే పెద్దమనిషి ఇండియామంత్రిగా నియమించారు. తర్వాత ముస్లింలీగ్‌తో కాంగ్రెసు రాజీపడివస్తే దొరుకుతుం దనుగదా!

దామెర్ల రామప్ప సీమలో మెచ్చారు....ఆదివి బాపిరాజు పడలేదటంతాను పడుతుంది దొరలలో బడినయపుడు....కవులరయ్య కుమార్తె అంత అందాకరముల గొప్ప గొప్పోళ్లంచు పేరుబడిరి....ఆంధ్ర రత్న.

అట్లనే మన నాయకుడు లోకోత్తర పురుషుడైన గాంధిపేరు అంతఅంతాతరాలలో గొప్పగొప్పోళ్లచే కీర్తింపబడుతున్నది. ఉదాహరణం:

"అహింసావాదాన్ని, సాత్వికనిరోధాన్ని జయప్రదంగా పెద్దయెత్తున రోమనసామ్రాజ్యంపై తిరుగుబాటొనర్చిన ప్రాథమిక క్రైస్తవులు అవలంభించినారు. పెన్సిల్వేనియాలో మొదట స్థావర మేర్పరచుకొన్న విలియంపెన్ బృందం అక్కడి ఆదిమనివాసులవల్ల ఇదేపద్ధతి నవలంబించి, నెగ్గినారు. గత శతాబ్దపు ఆరవ దశాబ్దంలో హంగరీయన్లు ఆస్ట్రియా చక్రవర్తియైన ఫ్రాన్సిస్ జోసెఫ్ చక్రవర్తికి దాసులైవుండి ఎదురుతిరిగి సహాయనిరాకరణ సూత్రాన్నే పాటించి కృతార్థులైరి. (దీనినిగూర్చి విపులంగా కీ.శే. వి. జె. పటేల్ సర్దార్ పటేల్ అన్న 'ఇతరదేశాలలో సహాయనిరాకరణం' అనే గ్రంథంలో వ్రాశారు. జ. రై.)

మొదట దక్షిణాఫ్రికాలో, పిదప ఇండియాలో గాంధి, ఆయన అనుచరులు ఈ పద్ధతినే తమ కార్యక్రమాన్ని కొనసాగించినారు. పారిశ్రామిక వివాదములందు సమ్మెలు అనేకం ఈపద్ధతినే జయప్రదంగా కొనసాగినవి (దీనికి సర్దార్‌పటేలు నగర్యాగా, వింద కీర్తించే అహమదాబాద్ కార్మికసంఘ వ్యవహారమే సాక్షి జ. రై.)"

ఆల్డస్ హక్స్లే, శాంతివాది. 'సిద్ధాంత యుతమైన శాంతి' అనే చక్కటి చిన్నిపుస్తకంలో శాంతివాదమను గాంధివాదాన్ని విశదీకరించి, దానినే ప్రపంచానికి ఆదర్శంగా పేర్కొన్నారు: ఇది చర్చింప నారంభించితిమా, పెద్ద గ్రంథం అవుతుంది.

గాంధిజీ, జె. సి. కుమారప్ప, ప్రబోధించే పారిశ్రామిక వికేంద్ర విధానానికి సర్ విలియం బెవిరిడ్జ్ సుముఖతను తెలిసికొంటిమి (చూ. లోకాభి 28-3-45 రి) నేటి బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుడు, విస్మరించ గల్గిన 'విప్లవకారి' 'విధ్వంసకుడు' హెరాల్డ్ లాస్కి ప్రపంచానికి ప్రతీక అనే ఫెబియన్ సొసైటీగ్రంథంలో వ్రాసిన వ్యాసంలోని ఈ వాక్యాలని గమనించండి:

"పాదులలో అత్యధికసంఖ్యాకులు పన్నగాండ్లు సాధారణంగా ప్రభుత్వాలు, అందులో ప్రతీక ప్రకారం వర్తించే ప్రభుత్వాలు బ్రహ్మాండమైనవిగావుంటవి. ప్రజలకు అతిదూరంలో వుండకతప్పదు. అతి భయంకరంగానూ వుంటుంది వాటిఆకారం. పైనుండి ఉత్తర్వులుపొంది చేయడమేతప్ప, తమ ఇంక స్వతంత్రించి చేసేది దొత్తిగా ఏమీలేదని

## వైద్యం

### స్వస్థవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు,
ఆయుర్వేదాచార్య.

పల్లెలందు గృహోదు లల్పంబు లవియె
పట్టణంబుల వెరిపియై వరగుగాక
కండు నీటెంట యారోగ్యకలనయుండు
హస్తి మశకంబులకు గల యంతరంబు.
పెల్లమంది యువుడె చిలిమి గుప్తంబుగా
సంతరింపబడి ప్రశస్తరీతి
వెలగు వస్తువులను సేవింపుడాగ్యంబు
పట్టణముల కెట్లు పట్టగలదు!
గోతములద్రుగ్గి ఆయా
దేశంబోవలిగి మినిమిచేరి యనం
ఘాతంబులైన వస్తు
వాతంబులెకా లభించు పట్టణములలోన.

పాటలు పాడించినారు, ఈనుపంపుటిత మహోగ్రమైన ప్రభుత్వంక్రింద, వారిస్థానమెక్కువో అత్యల్పంగా కన్పిస్తుంది.

"స్వేచ్ఛలోని అంతర్యం వికేంద్రపదవం అని మనం గమనించని పక్షంలో గవర్నమెంటు 'వాండ్లదే' కాని 'మనది'కాదు........ క్రమవిధానం గల్గిన ప్రజారాజ్యపు సమష్టి, వ్యష్టికోరకుగాని. వ్యష్టికి వ్యతిరేకంగా వుండరాదు. ఈనాడు కాపిటలిస్టు సమాజంలో వ్యష్టిస్వేచ్ఛకు ఎంత ప్రాధాన్యం గలదో, రేపటి సోషలిస్టు సమాజంలో నిరంతరం వ్యష్టిది ఉత్సాహపరచి, స్వతంత్రించి పనిచేయింపగల సంస్థలకు అంతప్రాధాన్యం వున్నది."

ఏమిది! అంతా గాంధిమయం, జగమంతా గాంధిమయం! ఇది కలయా, నిజమా, ఏ సంకల్పాత్మమో ఇది! జగన్నాటక సూత్రధారులు ఆంగ్లో- అమెరికన్లు, స్టాలిన్‌దాదా మాస్కోమానసపుత్రులు అనుకుంటిమే! అదంతా నాటకమేనా వారావేరి! నిజమైన లోకనాయకులు మన లోనే వున్నారా?


# THE WARDEN

## Insurance Co., Ltd.

★

మళ్ళీ విజయము పొందినది.

1944 సం॥లో వ్యాపారము అంతకు పూర్వముకన్న మించిపోయినది.

వ్యాపారము చేతికివచ్చినది రు .1,21,57000
వ్యాపారము వొప్పుకొన్నది రు 1,04,77000

ఈ రికార్డు వ్యాపారమువల్ల వార్డన్ కంపెనీని గొప్పకంపెనీలలో చేర్చడమైనది

అధ్యక్షుడు: సర్. చినుభాయి మాధవలాల్ (బారొనెట్)
మేనేజింగ్ డైరెక్టరు: ఎస్. హెచ్. తర్కర్
ఏజెన్సీ మేనేజరు: ఎమ్. సుందర్‌రాం‌షెట్టి

దివార్డన్ ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్.,

"వార్డన్ గృహము" సర్. ఫెరోజిషా మెహతరోడ్డు, బొంబాయి.

కె. హనుమంతరావు.
ఇన్సుపెక్టరు,
రయిలురోడ్డు, నెల్లూరు.

మద్రాసుబ్రాంచి:
ఎమ్. రామారావు, B. A. B. L.
బ్రాంచిమేనేజరు.
79. AB. తంబుచెట్టివీధి,
జి. టి. మద్రాసు.
★

జనరల్ కమర్షల్ ఏజన్సీ
స్పెషల్ ఏజంట్లు,
సుబేదార్‌పేట, నెల్లూరు.


Printer, Publisher & Editor: N. V. Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)